RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి : 13 సంచిక : 95 | శుక్రవారం, జూలై 25, 2025, | పేజీలు - 8 | వెల : 3/-




# రాహుల్, ఖర్గే లతో రేవంత్ భేటి

**న్యూ ఢిల్లీ:** తెలంగాణ నేతలు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌తో దూసుకెళున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మరోవైపున భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు కూడా ఢిల్లీ చేరుకున్నారు. ఇద్దరి పర్యటనలు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కీలకంగా మారాయి.రేవంత్ షెడ్యూల్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఉదయం 10:30 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత రాహుల్ గాంధీలతో భేటీ కానున్నారు. ఈ సమావేశంలో తెలంగాణలో నిర్వహించిన కులగణన, అలాగే బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అధిష్టానంతో చర్చించనున్నారు. సాయంత్రం, ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.ఇందులో తెలంగాణ



కులగణన సర్వే ఎలా జరిగింది, ఎన్ని మంది ఉద్యోగులు పాల్గొన్నారు, ఏవిధమైన ప్రశ్నలు అడిగారు వంటి అంశాలపై రిపోర్ట్ ఇవ్వనున్నారని సమాచారం.

కాంగ్రెస్ ఎంపీలకు పూర్తి వివరాలు ఇవ్వనున్నారు.అమిత్ షా తో తెలంగాణ చీఫ్ ఇక మరోవైపు, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గోల్లపల్లి రామచంద్రరావు ఢిల్లీలో పర్యటన చేపట్టారు. ఆయన ఈ రోజు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అవనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఇటీవల బీజేపీలో బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య వచ్చిన విభేదాల నేపథ్యం గురించి చర్చించనున్నట్లు సమా చారం. అలాగే రాష్ట్రంలో బీజేపీ బలపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విభాగాల్లో తలెత్తిన అసంతృప్తి నివారణ, భవిష్య త్ కార్యాచరణపై అమిత్ షాకు రిపోర్ట్ ఇవ్వనున్నారని సమాచారం.

# విజయం తర్వాతే
## సంకీర్ణ ప్రభుత్వంపై నిర్ణయం

**వేలూరు(చెన్నై):** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం సంకీర్ణ ప్రభుత్వంపై అమిత్ షా, ఎడప్పాడి పళనిస్వామి కలిసి నిర్ణయం తీసుకుంటారని బీజేపీ సీనియర్ నేత తమిళిసై సౌందర్‌రాజన్ తెలిపారు. స్థానికంగా ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తమిళిసై మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ నిధులు వెచ్చించి'ఉంగళుడన్ స్టాలిన్' పేరుతో డీఎంకే ఎన్నికల ప్రచారం చేపట్టిందని ఆరోపించారు. నాలుగేళ్లలో చేయని పనులు 45 రోజుల్లో చేస్తున్నట్లు ప్రచార ఆర్భాటంలో తెలుపు తున్నారన్నారు.ఉంగళుడన్ స్టాలిన్ కార్యక్రమంలో అవినీతి జరుగుతోందన్నారు. సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రజల నుంచి లంచాలు ఆశిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గంగై కొండ చోళవందాన్ రావడం గౌరవంగా భావిస్తున్నామన్నారు ప్రధాని పర్యటన బీజేపీ శ్రేణులకు మరింత ఉత్తేజం అందిస్తుందన్నారు. సీమాన్, విజయ్ తదితరులు కూటమిలోకి రావాలని పళనిస్వామి ఆశిస్తున్నారని, బీజేపీ-అన్నాడీఎంకే కూటమిలో ఎలాంటి భేధా



భిప్రాయాలు లేవన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తప్పకుండా విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు. డీఎంకే కూటమిలో తిరుమావళవన్, కార్తీ చిదంబరం, సెల్వపెరుందగై, కమ్యూనిస్ట్ నేతలు తమకు ఎన్ని సీట్లు ఇస్తారు అని బెదిరిస్తున్నారన్నారు. గ్రూప్-4 పరీక్షల్లో అవతవకలు జరిగాయని అన్నాడీఎంకేలాగే బీజేపీ కూడా అభిప్రాయ పడుతుందన్నారు. ఉప రాష్ట్రపతి రాజీనామాపై అభిప్రాయం తెలియజేయడం లేదని, రాష్ట్రానికి చెందిన వారు ఉప రాష్ట్రపతిగా రావాలని కోరుకుం టున్న తరుణంలో, ఈ రేసులో తాను లేనని తమిళిసై తెలిపారు.

# తెలంగాణలో చేపట్టిన సర్వే
## దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే

**ఢిల్లీ:** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే.కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో



కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కి చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే.దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# అగ్రికల్చరల్
## ఆగస్టు 2న యూనివర్సిటీ స్నాతకోత్సవం

**హైదరాబాద్ :** ఆగస్టు 2వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 55వ స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. ఈ 55వ స్నాతకోత్సవానికి ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్ జాట్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరు కానున్నారు.మొత్తం 519 మంది అండర్ గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, పీహెచ్‌డీ స్కాలర్స్ తమ డిగ్రీలను అందుకోనున్నారు. మొత్తం 9 మంది విద్యార్థులు(పీజీ, పీహెచ్‌డీ) గోల్డ్ మెడల్స్ అందుకోనున్నారు. ఇద్దరు పీజీ, పీహెచ్‌డీ స్టూడెంట్స్ రూ. 25 వేల క్యాష్ ప్రైజ్ అందుకోనున్నారు. మరో 20 మంది అండర్ గ్రాడ్యుయేట్స్ కూడా బంగారు పతకాలను అందుకోనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఇక స్నాతకోత్సవానికి దరఖాస్తు చేస్తున్న వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భారీ వర్షాలు
## కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్త సూచనలు

**హైదరాబాద్** రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు పూర్తిగా అప్ర మత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్య మంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యే కంగా మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖ లు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశి ంచారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి పెరుగుతుండటంతో జనం అప్రమత్తంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగా



లతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు.ప్రజా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు, వరదల కారణంగా ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణమే సహాయం అందేలా అధికారులు ఎల్లప్పుడూ జిల్లాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షిస్తుండాలని కూడా సీఎం సూచించారు.

# కులగణనపై సీఎం రేవంత్
## పవర్ పాయింట్ ప్రజంటేషన్.

**హైదరాబాద్ :**తెలంగాణ బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమై, రాష్ట్రంలో నిర్వహి ంచిన బీసీ కులగణన విధానాన్ని పవర్ పాయి ంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.సీఎం రేవంత్ మాట్లాడుతూ దాదాపు వందేళ్ల తర్వాత తెలంగాణలో బీసీ కులగణన సర్వే చేపట్టినట్లు చెప్పారు. త్వరలో జరగనున్న దేశవ్యాప్త జనగణనలో తెలంగాణ కులగణన ఫలితాలను కూడా కేంద్రం పరిగణలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయంతో పాటు తెలంగాణ బీసీ రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదం తెలపాలని, ఈ విషయాన్ని పార్లమెం టులో గట్టి వాదనగా



తీసుకెళ్లాలని ఆయన కాంగ్రెస్ ఎంపీలను కోరారు. ఈ ఉద్యమంలో కలుపుకొని, మరింత ప్రాబ ల్యం ఇవ్వడానికి ఇప్పటికే కార్యాచరణ రూపొ ందించామన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశంలోనే బీసీ హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలవనుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# భారత్-యూకే మధ్య కీలక
## ట్రేడ్ డీల్.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు

**న్యూ ఢిల్లీ:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యూకే పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ అయ్యారు. ఈ భేటీలో రెండు దేశాల మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. భారత్-యూకేలమధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలూ సంతకాలు చేశాయి. ప్రధాని మోదీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇదరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని



మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యా నించారు. 'ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035లక్ష్యంగాసాగుతున్నాం'అనిమోదీతెలిపారు

## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్
# ఐటీ అధికారుల సోదాలు

**మేడ్చల్:** నియోజకవర్గంలోని కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు జులై24 సోదాలు నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను కొన్ని రోజుల క్రితం ఐటీ అధికారులు పరిశీలించారు. మళ్లీ ఇవాళ ఐటీ అధికారులు సోదాలు చేశారు. అనుమానాస్పందంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీల జరిగాయని ఐటీ అధికారులకి సమాచారం అందిన నేపథ్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ ఛైర్మన్ భద్రారెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించారు ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఐటీ అధికారులు ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. ఈ దాడిలో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. గతంలో ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా రెండు రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు బీజేపీ నాయకుల



చిత్రీకరించిన బ్యానర్‌లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఆమె నివాసంపై ఐటీ దాడులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఐటీ సోదాలపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఏమన్నారంటే..మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల విషయంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు ఇళ్లపై సోదాలు చేస్తున్న విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని అన్నారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవంలేదనిమల్లారెడ్డికోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

# సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపులు

**పంజాబ్:** సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్ప డుతూనే ఉంది. తాజాగా పంజాబ్ లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు పాకిస్థాన్ కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. వాటి నుంచి మూడు తుపాకులు, మ్యాగజీన్లతోపాటు ఒక కిలో హెరాయిన్‌ను బీఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్



సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది.గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

# కేటీఆర్‌కు సీఎం రేవంత్
## జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలుప్రసాదించాలని ఆకాంక్షించారు.



# ఆ కేసుల్లో
## రాహుల్ కి బెయిల్

**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి కొంత ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌ను ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దాఖలైన కేసులో మహారాష్ట్ర నాసిక్ కోర్టు తాజాగా ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసును సావర్కర్ ముని మనవడు సత్యకీర్ సావర్కర్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మార్చి 2023లో లండన్‌లో రాహుల్ చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలే దీనికి కారణమయ్యాయి.అంతకుముందు, ఇదే తరహా ఫిర్యాదుపై పూణే కోర్టు కూడా రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఇలా



పునరావృతం కాకుండా రాహుల్ తన ప్రజా ప్రసంగాలలో మరింత జాగ్రత్త వహించాలని కోర్టు హెచ్చరించింది.

## విజయవాడ, విశాఖలో
# మెట్రో రైలు నిర్మాణం

**అమరావతి, జులై 24:** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖప ట్నంలో మెట్రో రైలు నిర్మాణానికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. వీటి నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఆ క్రమంలో ప్రభుత్వం శుక్రవారం టెండర్లు పిలవనుంది. రూ.21,616 కోట్లతో విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు టెండర్లను ఆహ్వానించనుంది.అందులో రూ. 10,118 కోట్లతో విజయవాడ, రూ. 11,498 కోట్లతో వైజాగ్ మెట్రోలకు టెండర్లు పిలవనున్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఫిఫ్టీ, ఫిఫ్టీ భాగస్వామ్యంతో



నిర్మించనున్నారు. వైజాగ్ మెట్రో రైలుకు విఐఎంఎంఆర్డీఏ నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ. 4,101 కోట్ల నిధులు మళ్లించనున్నారు. అలాగే విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిధులు మళ్లించనున్నారు.

# గీతం విద్యార్థినికి ప్రతిష్టాత్మక ఐవీఐ బ్రియాన్

## హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీ

**- ఆప్టోమెట్రీ రంగంలో ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి గుర్తింపు**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు వర్ధమాన పరిశోధకురాలు జంగపల్లి వర్ష, ఆప్టోమెట్రీ రంగంలో ప్రతిష్టాత్మకమైన జాతీయ గుర్తింపు అయిన ఐవీఐ బ్రియాన్ హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీని అందుకున్నారు. ప్రముఖ నేత్ర వైద్య సంస్థ ఎల్.వీ. ప్రసాద్ నైత్ర వైద్యశాల (ఎల్వీపీఈఐ) సహకారంతో గీతం ఆప్టోమెట్రీ కోర్సును నిర్వహిస్తున్న విషయం విదితమే. భారతదేశంలో కంటి సంరక్షణను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన ప్రముఖ లాభాపేక్ష లేని సంస్థ ఇండియా విజన్ ఇన్ స్టిట్యూట్ (ఐవీఐ) ఈ అవార్డును ప్రకటించింది. యువ దృష్టి శాస్త్ర నిపుణులలో బలమైన పరిశోధన సంస్కృతిని పెంపొందించాలనే ఐవీఐ లక్ష్యాన్ని బ్రియన్ హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీ ప్రతిబింబిస్తుందని ఐవీఐ ముఖ్య కార్యనిర్వహణాధికారి వినోద్ డేనియల్ అన్నారు. విద్యార్థుల కెరీర్ ప్రారంభంలోనే అసలైన, ప్రతిభావంతమైన పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా, మనదేశం యొక్క పెరుగుతున్న కంటి సంరక్షణ డిమాండ్లను తీర్చగల, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆప్టోమెట్రీ రంగాన్ని రూపొందించాలని తాము ఆశిస్తున్నామన్నారు. జంగపల్లి వర్ష సాధించిన విజయాన్ని గీతం, ఎల్వీపీఈఐ సీనియర్ నాయకత్వం ప్రశంసించింది. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావుబీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజాబీ ఎల్వీపీఈఐ శాస్త్రవేత్త-నెట్ వర్క్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ ఆర్. భరద్వాజ్‌బీ రిజిస్ట్రార్ విజయ్ కుమార్‌బీ గీతంలో నిర్వహిస్తున్న ఆప్టోమెట్రీ కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు వర్షను అభినందించారు. ఎల్వీపీఈఐ భాగస్వామ్య ంతో గీతం, ఆప్టోమెట్రీ, దృష్టి శాస్త్రాల రంగంలో విద్యా నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందిస్తూనే ఉందన్నారు. అత్యాధునిక పరిశోధన, వాస్తవ ప్రపంచ ప్రభావం ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ఈ విజయం మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

# రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఆగస్టు ఒకటి నాడు బ్లాక్ డే పాటిద్దాం

**- బిజెపి కాంగ్రెస్ పార్టీలు మాలల పై అణచివేత ధోరణి విడనాడాలి**

**- డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు**

**- మాల మహ నాడు అప్ ఇండియా**



**వరంగల్,వాస్తవ తెలంగాణ న్యూస్:** మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు మన్నె నర్సింగం అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పసుల రాంమూర్తి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు హాజరై ప్రసంగించారు భారతదేశంలో సుప్రీంకోర్టు మీద ప్రజలందరికీ ఒక నమ్మకం ఉండేదని అన్నారు కానీ 2024 ఆగస్టు ఒకటి నాడు ఎస్సీ వర్గీకరణ పై వచ్చిన తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉండటంతో సుప్రీంకోర్టు మీద నమ్మకాలు పోయినాయి అని మండిపడ్డారు ఆగస్టు ఒకటి నాడు బ్లాక్ డే గా ప్రకటిస్తున్నామని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంచివేసే కుట్ర నుండి కాపాడుకోవాలని మాలలను మేధావులను కోరారు భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఓటు రాజకీయాల కోసం సుప్రీంకోర్టు తీర్పును కూడా చివరికి గౌరవించకుండా రెండు రాష్ట్రాలు ఏకసభ్య కమిషన్ వేసి వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆవేదన చెందారు ఉద్యోగాలలో కానీ విద్యార్థుల సీట్లలో కానీ మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు ఇప్పుడు ఇచ్చిన రోస్టర్ విధానాన్ని రద్దుచేసి వెంటనే అందరికీ న్యాయం జరిగేలా చూడాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు లేనిపక్షంలో లేని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీని అంతమొందిస్తామని హెచ్చరించారు వర్గీకరణ రద్దు కొరకు అగ్రవర్ణ రాజకీయ పార్టీలను ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన పార్టీల పై ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె కరుణాకర్ జిల్లా కార్యదర్శి కారు శ్రీ పాల్ సీనియర్ నాయకులు ఉసిల్ల రాంబాబు ఉసిల్ల మహేందర్ బన్న ప్రభాకర్ ఉసిల్ల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 48 గంటల్లో మర్డర్ కేసును చేదించిన పోలీసులు అభినందించిన డి.ఎస్.పి. నరేందర్ గౌడ్

**- చెల్లెలిని వేడిస్తున్నాడని హత్య చేసిన నిందితులు**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా శివంపేట మండలం ముక్దంపూర్ గ్రామ శివారులో ఈనెల 21వ తేదీన వెలుగులోకి వచ్చిన షాబిల్ అనే యువకుడి హత్య కేసును పోలీసులు చేదించారు. హైదరాబాద్ బోరబండ కు చెందిన ఒక కారు డెంటింగ్, పెయింటింగ్ వర్క్ షాప్ లో పనిచేస్తున్నారు. వర్క్ షాప్ యజమాని కూతురుని ప్రేమించి అపహరించారు. దీంతో నబిల్ కు నచ్చజెప్పిన బాలిక అన్న త్వరలో పెళ్లి చేస్తామని చెప్పారు. కానీ 15 రోజుల వరకు కూడా పెళ్లి విషయం ఎత్తకపోవడంతో షాబిల్ బాలిక అన్నకు ఫోన్లో మాట్లాడుతూ మీ చెల్లెలి అసభ్యకరమైన వీడియోలు, ఫోటోలు నా దగ్గర ఉన్నాయని, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి చెప్పడంతో తన చెల్లెలి ఫొటోస్, వీడియోస్ డెలిట్ చేయాలని బ్రతిమిలాడిన వినక పోవడం తో మాట్లాడుకుందామని నబీలను పిలిచారు. ఇదే క్రమంలో 21వ తేదీన కారులో నబిల్ ను తీసుకువచ్చిన సయ్యద్ ఆఫీసర్, సారోల సంతోష్ లు అనే ఇద్దరు వ్యక్తులు ఫోన్ నుండి ఫోటోలు డిలీట్ చేయాలని గొడవ పడ్డారు. ఇదే క్రమంలో ఆవేశానికి లోనై షాబిల్ ను హత్య చేసి అతి కిరతకంగా మొఖం పై రాయి తో మొఖం పగల గోట్టి డాగ్ స్క్వాడ్ గుర్తుపట్టకుండా ఉండాలని మృతుడి ఒంటిపై బట్టలు తీసేసి పారిపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం సయ్యద్ అప్సర్, సారోల సంతోష్ లను అరెస్టు చేసి వారి నుండి కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్టు డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తెలిపారు, కేసు ని సవాలుగా తీసుకోని ఎంతో చాకచక్యంగా వ్యవహరించి కేసు ను 48 గంటల్లో చేదించిన సీఐ రంగా కృష్ణ, శివంపేట ఎస్ఐ లకు అభినందించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్.

## శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు

**- మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3**

**- కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళం**



**తిరుమల,24జూలై(వాస్తవ ఆంధ్ర)** హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న "ఆనంద నిలయం" అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరి అందజేశారు. ఈ మేరకు భాస్కర్ రావు గారి ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.

# డంప్ యార్డ్ పై చర్యలు తీసుకోండి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడకు చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ టీం తనిఖీలు.

**- వివిధ కంపెనీలో మగ్గుతున్న బాల కార్మికులు**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తనిఖీలలో భాగంగా 9మంది బాల కార్మికులను ముస్కాన్ టీం రెస్క్యూ చేసింది. జీ.జె.ఆర్ పరిశ్రమలో 3, సర్వోత్తంలో 1, ఎలిమెంట్ సెవెన్ బార్లో 3, అలాగే హెూటల్లో పనిచేస్తున్న మరో ఇద్దరిని గుర్తించామని ఆపరేషన్ ముసా?న్ అధికారులు తెలి పారు. బాల కార్మికులతోపనిచేయిస్తున్నసంబంధితలవ్యక్తులపైకేసులు నమోదు చేసామని చెప్పారు.

# నాగారం మున్సిపాలిటీ లో కేటీఆర్ పుట్టినా రోజు వేడుకలు..



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** కేటీఆర్ జన్మదిన శుభ సందర్భంగా నాగారం మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ళ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ప్రోగ్రాం జరిగింది. కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ వర్డ్ సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, బండారు శ్రీకాంత్ యాదవ్, యూత్ అధ్యక్షుడు విగ్నేష్, సంపత్ కుమార్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా విద్యార్థికి

## లాప్టాప్ అందించినా సాయినాథ్ గౌడ్



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ స్మైల్ లో సిరిసిల్ల కి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆశిష్ కి లాప్టాప్ నీ నాగారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వర్డ్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేటీఆర్ చేతుల మీదుగా లాప్టాప్ అందించారు.అలాగే కేటీఆర్ కి పుట్టినా రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి మరియు బాబురావు పాల్గొన్నారు

# ప్రతి కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తా

# ముప్పు శ్రీనివాస్ రెడ్డి.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన దత్త సాయి నగర్ కాలనీ ఫేస్ 1 మరియు ఫేస్ టు, సూర్య నగర్ కాలనీ, శ్రీ దివ్య సాయి గార్డెన్స్ కాలనీలలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు ఎస్టిమేషన్ వేయించారు. ప్రతి కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తానని, నాగారం మున్సిపాలిటీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానాని ముప్పు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధీర్ ,పి మహేష్ గౌడ్ ,వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర నాయక్ గార్లతో పాటు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# సిద్ధాపూర్ కాలనీలో పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల నుండి పూరి గుడిసెలు వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న వారికి పొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధన అనంతరం ఆర్ఐ అనంతయ్య గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఏడేళ్ల క్రితం సిద్ధపూర్కాలనీ లో పూరిపాక వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలి రాక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేటికీ వారికి పట్టాలు మంజురు కాలేదు గత బిఆర్ఎస్ హయాంలో అనేక దపాలుగా విన్నపాలు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పటించుకొలేదు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రజాప్రభుత్వం ఏర్పడింది ఈ ప్రభుత్వ హయాంలోనైనా అక్కడే నివాసం ఉంటున్నా పూరి గుడిసె వాసులకుపొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ ఎం ఏ రెహమాన్ సిపిఐ మండల కార్యదర్శి పాండు అనసూయ. బుక్కమ్మకార్యదర్శి తూమ్మపూడి బుజ్జమ్మ. సిపిఐ నాయకులు రజిని సరస్వతి గంగమ్మ శివ లీల పూలమ్మ దేవి బిపాషా . యాకుబ్అలి. ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జిన్నారం లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

### - జిన్నారం మండలం బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో మాదారం గ్రామంలో నిర్వహించిన బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్,: గురువారం బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిన్నారం మండలం మాదారం గ్రామంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిది గా రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ , సురేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, ఆంజనేయులు, నరేందర్, జనార్దన్, ప్రభాకర్ రెడ్డి, భార్గవ్, సత్యనారాయణ, రవీందర్ సార్,మోహన్, గణేష్, రామకృష్ణ, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రాజు,సతీష్, ఆంజనేయులు,కదీర్,బిక్షపతి, శ్రీనివాస్, రమేష్,నర్సింగ్ రావు, విష్ణు, మల్లేష్, మహేందర్, రాజు గౌడ్, భవాని సింగ్, శ్రీను, నిఖిల్, గణేష్ ,బాలేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జావీద్ పాషా జన్మదిన వేడుకలు.





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల కేంద్రంలో మహమ్మద్ జావిద్ పాషా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, జావిద్ పాషాకు రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, మన్నే ధర్మేందర్ లు శాలువాతో సత్కరించి కేక్ తినిపించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, వీరితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు జావిద్ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# కూచారంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో టీఆర్ఎస్ పార్టీ 1,68 వేల ఉద్యోగాలను తెలంగాణ యువతకు ఇచ్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా కేటీఆర్ అన్న ఐటీ శాఖ మంత్రిగా హైదరాబాద్ నగరంలో ఎన్నో కార్పొరేట్ సంస్థలను నెలకొల్పి తెలంగాణలో ఉన్న లక్షలాదిమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2028లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో, కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని, మళ్లీ ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ఫలాలను అందజేయనుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగ్యా నాయక్, నందు గౌడ్, వీరేష్ గౌడ్,జక్కిడి సుధాకర్ రెడ్డి, యావపురం కృష్ణ, రాజు నాయక్, మధు గౌడ్, రఘు యాదవ్,తేలు సుధాకర్, చింపుల మురళి, తొంట శంకర్, రవి యాదవ్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బస్సు. డీసీఎం ఢీ.





క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్.తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ జాతీయ 44వ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు బైపాస్ లోని ఎం ఆర్ దాబా వద్ద యూటర్న్ తీసుకుంటున్న డీసీఎం వ్యాను ను హైదరాబాద్ నుండి వస్తున్న మహారాష్ట్ర చెందిన ట్రావెల్ బస్సు ఢీకొనడంతో డీసీఎం లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అవ్వగా వ్యాన్ నడుపుతున్న డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో నరకయాతన పడ్డాడు గంటకు పైగా క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను స్థానికులు జెసిబి సహాయంతో బయటకు తీసి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# ఘనంగా మాజీ మంత్రి కే టీ ఆర్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లీ జులై 25 వాస్తవ తెలంగాణ కూకట్ పల్లీ సర్కిల్ / శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుబ్బారాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కేక్ ను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి చెసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుబ్బారాజు మాట్లాడుతూ తెలంగాణలో ఐటీ కారిడార్‌ను అభివృద్ధి చేసి దేశం మొత్తానికి గర్వకారణంగా తీర్చిదిద్ది కేటీఆర్ అని కొనియాడారు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఫ్లైఓవర్లు, బ్రిడ్జి లు పార్కులు, నిర్మించి నగరాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల భాస్కర్ రావు, ఖాదర్, శేఖర్ పటేల్, శివ రావు,రాంబాబు, రఘు, అషు, రజాక్, అస్లాం, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు..

# నల్గొండ జిల్లాలో గల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

నల్లగొండ 24 జూలై ( న్యూస్ : 9 )మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25 న,ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు వరద నీటిని వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల ఉమ్మడి నల్గొండ మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.ప్రస్తుతం మూసీ నదిలోకి 1,427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని ఈ నేపథ్యంలో రిజర్వాయర్ నీటిమట్టం 645 అడుగుల పూర్తి స్థాయి కాగా ప్రస్తుతం 643 అడుగుల వద్ద నిర్వహించడానికి గాను జూలై 25 న, ఉదయం 8:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ క్రెస్ట్ గేట్లను ఎత్తి 1,260 క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవున ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ నదిలోకి మనుషులను వెళ్లవద్దని అలాగే పశువులను విడిచి పెట్టవద్దని కోరారు.ముఖ్యంగా జిల్లాలోని ఉప్పల పహాడ్, కేతేపల్లి,మాడుగులపల్లి,మి ర్యాలగూడ మండలాల పరిధిలోని భీమారం, కాసనగూడెం, చీకటిగూడెం,కోత్తపేట,ఉప్పల పహాడ్, కొప్పోల, భీమారం,అమన్‌గల్,లక్ష్మీదేవిగూడెం,రావులపెంట, రాజపేట, నర్సింహుల్‌గూడ,తక్కెలపాడు, కాల్వపల్లి,సుబ్బారెడ్డిగూడెం ,అలగడప, రాయినపాలెం,ముల్కలకాల్వ, కేశవాపూర్, తేటకుంట,శున్యపహాడ్ వాడపల్లి, వజీరాబాద్) గ్రామాలప్రజలుఅప్రమత్తంగాఉండాలని కోరారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి :

# కలెక్టర్ విజయేందిర బోయి



గండీడ్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం జానంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆమె పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషిచేయాలన్నారు.అనంతరం ఆమె అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మొక్కను నాటారు. కేంద్రంలో వండిన పోషక ఆహారాన్ని పరిశీలించారు. పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి నమోదును, లేబర్ రూంను పరిశీలించారు. ప్రతి నెల ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ప్రసవాల గురించి వాకబు చేశారు. గత నెల 13 నుంచి ఇప్పటి వరకు 7 ప్రసవాలు జరిగాయని సిబ్బంది వివరించారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన కేజీబీవీ విద్యార్థినీలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు చెత్తతో అపరిశుభ్రంగా ఉండడం గమనించి వెంటనే పరిశుభ్రం చేయాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక వసతులు, మెనూ ప్రకారమే భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ బి మల్లికార్జున రావు, మండల అధికారులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో

## మర్యాదగా మాట్లాడాలి : గజ్వేల్ ఏసీపీ నర్సింలు



రాయపోల్, జులై 24 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారునితో మర్యాదగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని గజ్వేల్ ఏసీపీ నర్సింలు అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు.వీపీఓ వ్యవస్థను మెరుగుపరిచి వారంలో రెండు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇసుక, పీడీఎస్ రైస్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ మానస, ఏఎస్ఐలు రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు ఇంజక్షన్ వేసుకుంటూ డ్రోన్‌కు చిక్కారు

- డ్రోన్‌కు చిక్కిన నలుగురు యువకులు
- కౌన్సెలింగ్ ఇచ్చి తల్లితండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుపతి:** చెట్ల పొదల్లో మనల్ని ఎవరు చూస్తారులే అనుకున్నారు. మత్తు ఇంజక్షన్లు వేసుకుంటూ.. మత్తులో మునిగి తేలుతున్నారు. ఇలా తిరుపతి రూరల్‌మండలం లింగేశ్వర నగర్‌లో మత్తు ఇంజక్షన్లు వాడు తున్న నలుగురు యువకులను డ్రోన్ కెమెరాతో నిఘా వుంచి పోలీసులు పట్టుకున్నారు. ఇలాంటి వారిని పట్టుకునేందుకు రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. అలా నిఘా ఉంచిన డ్రోన్ కెమెరాకు.. లింగేశ్వరనగర్‌లోని మారుమూల ప్రాంతంలో పొదల మధ్య మత్తు ఇంజెక్షన్లు తీసుకుంటూ నలుగురు యువకులు చిక్కారు. ఎస్పీ నేతృత్వంలోని ఈగల్ టీమ్‌లు, డ్రోన్ కెమెరాల సిబ్బంది గుర్తించారు. వారిని పట్టుకుని తిరుపతి రూరల్ పోలీసులకు అప్పగించారు. రూరల్ సీఐ చిన్నగోవిందు వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. యుక్త వయస్సులో ఇలా చెడు అలవాట్లకు బానిసలుగా మారితే భవిష్యత్ మొత్తం సర్వ నాశనం అవుతుందని హితవు పలికారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించారు. తల్లిదండ్రుల అనుమతితో వారిని వైద్యుల సూచనల మేరకు రీహాబిలటేషన్ కేంద్రానికి పంపి కౌన్సెలింగ్ ఇప్పిస్తామని చెప్పారు.

## సిట్ అధికారుల ప్రశ్నలకు దాటవేత ధోరణిలో శ్రవణ్‌రావు సమాధానాలు





**విజయవాడ:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో (గురువారం జులై 24) విజయవాడలోని సిట్ ఆఫీస్‌కు తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్‌రావు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం ఇచ్చాడని అధికారుల విచారణలో తేలడంతో నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన సిట్ ఆఫీసుకి వచ్చారు. అయితే మూడు గంటలుగా శ్రవణ్‌రావుని సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. దుబాయ్‌లో లిక్కర్ స్కామ్ నిందితులకు రెండు నెలల పాటు శ్రవణ్‌రావు ఫ్లాట్‌లో ఉన్నట్లు గుర్తించారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు ఆశ్రయం ఇవ్వడంపై శ్రవణ్‌రావుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిట్ అధికారుల విచారణలో శ్రవణ్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం కల్పించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. కిరణ్ కుమార్‌రెడ్డి, సైఫ్, అహ్మద్, వరుణ్ కుమార్, శివకుమార్, సైమన్, ప్రసన్, ప్రద్యుమ్నా, అవినాష్ రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఎలా పరిచయం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు సిట్ అధికారులు. ఓ స్నేహితుడి ద్వారా పరిచయమని తెలిపారు శ్రవణ్‌రావు. ఆశ్రయం ఎందుకు కల్పించారని శ్రవణ్‌రావుని ప్రశ్నించారు సిట్ అధికారులు. అయితే ఈ విషయంలో మౌనంగా ఉండిపోయారు శ్రవణ్‌రావు. లిక్కర్ కేసులో వాళ్లు నిందితులు తెలుసా అంటూ శ్రవణ్‌రావుని నిలదీశారు. అయితే ఈ విషయం తనకు తెలియదని శ్రవణ్‌రావు బదులు ఇచ్చాడు. ఈ కేసులో కీలక నిందితులని తెలిసినా ఆశ్రయం ఇచ్చారా అంటూ మరోసారి ప్రశ్నించారు సిట్ అధికారులు. ఎవరి కోసం, ఎందుకోసం ఈ ఆశ్రయం కల్పించారని ప్రశ్నల వర్షం కురిపించారు. సిట్ ప్రశ్నలకు శ్రవణ్‌రావు సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

## టీటీడీకి భక్తుల భారీ విరాళం

- శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న దివంగత ఐఆర్‌ఎస్ మాజీ అధికారి



**తిరుమల :** హైదరాబాద్‌కు చెందిన ఐఆర్‌ఎస్ మాజీ అధికారి దివంగత వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావ తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు , బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగాఅందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో 3,500 చదరపు అడుగులు గల ఉన్న ఆనంద నిలయం భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. అదేవిధంగా బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు , వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు, వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు , వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షల చొప్పున విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి.సత్యనారాయణ, బి.లోకనాథ్ వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు. ట్రినిటీ కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.2 కోట్లు విరాళం హైదరాబాద్ కు చెందిన ట్రినిటీ కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.2 కోట్లు చెక్కుల రూపంలో విరాళంగా అందించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి 27రోజుల్లో రూ.4.17కోట్ల ఆదాయం



**శ్రీశైలం :** భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి హుండీలను దేవస్థానం అధికారులను గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా రూ.4.17 కోట్ల ఆదాయం నగదు రూపేణ ఆదాయం సమకూరిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయం గత 27 రోజుల్లో భక్తులు (జూన్ 27 నుంచి జులై 23 వరకు) సమర్పించిన హుండీల ద్వారా రూ.4,17,61,215 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అలాగే, 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కిలోలకుపైగా వెండిని భక్తులు కానుకల రూపంలో సమర్పించారన్నారు. అలాగే 475 యూఎస్ డాలర్లు, 70 యూఏఈ దిర్హమ్స్, 1300 ఓమన్ బైసా, 155 కెనడియన్ డాలర్స్, 305 ఆస్ట్రేలియన్ డాలర్లు, 40 ఇంగ్లాండ్ పౌండ్స్, 5 సింగపూర్ డాలర్స్, 50 న్యూజిలాండ్ డాలర్స్, 5 స్కాట్లాండ్ పౌండ్స్, 30 ఈ-రోస్, ఒకటి సౌదీ రియాల్స్, 51 ఖతర్ రియాల్స్, ఒకటి మలేషియా రింగిట్స్, 200 ఇథియోపియన్ బిర్, 220 శ్రీలంక డాలర్లు, 160 నేపాల్ రూపాయలు వచ్చినట్లు వివరించారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘా మధ్య హుండీలను లెక్కించినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఆర్ రమణమ్మతో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలకు కేబినెట్ ఆమోదం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన(గురువారం జులై24) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోని నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# మద్యం స్కామ్ వెనుక ఉన్న కుట్ర కోణాలు వెలికి తీయాలి



**విజయవాడ, జులై 24:** గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గురువారం విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. మద్యం కుంభకోణంపై స్పందిస్తూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో ఈ మద్యం కుంభకోణం వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)పై విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు వైఎస్ జగన్‌కి నెలకు రూ. 60 కోట్లు అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో ఈ మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని ఆమె ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ. 3, 500 కోట్లు మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని ఆమె పేర్కొన్నారు. చివరకు నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపి చేసి.. చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు సీఎం చంద్రబాబుకు ఆమె సూచించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని సోదరుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రిషి కొండను ఎందుకు తవ్వారో కూడా ఇంత వరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల కుండ బద్దలు కొట్టారు.

## బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్‌రెడ్డి



**విజయవాడ:** వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లాయర్లు ఏసీబీ కోర్టులో (గురువారం జులై 24) బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా ఉన్నారు మిథున్‌రెడ్డి. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఆయన ఉన్నారు. కాగా, లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లని వాయిదా వేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఏ31 ధనుంజయ రెడ్డి, ఏ32 కృష్ణ మోహన్‌రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కు ఆదేశాలు జారీ చేశారు న్యాయమూర్తి. తదుపరి విచారణ ఈ నెల(జులై) 29వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. మరోవైపు.. మద్యం ముడుపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. శ్రావణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు పంపించారు ఈడీ అధికారులు. చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఈ నెల (జులై) 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ పేరిట భారీగా మద్యం తయారీ చేసినట్లు గుర్తించారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి ఆంధ్రా గోల్డ్ బ్రాండ్ భారీగా కొనుగోళ్లు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. ఇప్పటికే సిట్, ఈడీ అధికారులు మద్యం కేసుకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించారు. ఇక వరుసగా దర్యాప్తు ప్రారం భించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సిట్ ప్రిలిమినరీ చార్జిషీట్ వేయడంతో ఇక దర్యాప్తు ప్రారంభించాలని ఈడీ అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు.

## 2 నెలల్లో ఓఆర్ఆర్ ఆర్థిక ప్రతిపాదనలు



**విజయవాడ:** అమరావతి అవుటర్ రింగ్ రోడ్డును(ఓఆర్ఆర్) 140 మీటర్లుకు విస్తరించి, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పట్టాలెక్కించడానికి జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్) శరవేగంగా అడుగులు వేస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన తొలి అడుగు... ఆర్థిక ప్రతిపాదనల(ఫైనాన్షియల్ ప్రపోజల్స్) రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తోంది 70 నుంచి 140 మీటర్లకు. అమరావతి డివిజన్ ఎన్‌హెచ్ అధికారులు గతంలో 70 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్ నిర్మాణానికి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించారు. వాటిలో ప్రధానంగా భూ సేకరణ, నిర్మాణ వ్యయం అంతర్భాగంగా ఉంటాయి. ప్రాజెక్టుకు మొత్తంగా రూ.16,200 కోట్లు ఖర్చవుతుందనీ, అందులో భూ సేకరణకు రూ.2,600 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. తాజాగా ఓఆర్ఆర్ వెడల్పును 140 మీటర్లకు విస్తరించడానికి కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో తిరిగి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించాల్సి వచ్చింది. రెట్టింపు భూ సేకరణ చేయాల్సి ఉండటంతో అందుకు గతంలో కేటాయించిన దానికంటే రెట్టింపు... అంటే సుమారుగా రూ.5,200 కోట్లు వ్యయం అవుతుందని భావిస్తున్నారు. దీనితోపాటే సహజంగానే నిర్మాణ ఖర్చు కూడా పెరుగుతుంది. మొత్తం మీద 140 మీటర్ల వెడల్పున ఓఆర్ఆర్‌ను విస్తరించాలంటే సుమారుగా రూ.21 వేల కోట్లు వ్యయాన్ని ఎన్‌హెచ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కన్సల్టెన్సీ సంస్థ సర్వే రిపోర్టులను క్రోడీకరించి, రెండు నెలల్లోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పింపించాలని ఎన్‌హెచ్ అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత ్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే క్షేత్ర స్థాయిలో పనులకు శ్రీకారం చుడతారు..ప్రాజెక్టులో సమన్వయ భారం ఎక్కువేఅమరావతి ఓఆర్ఆర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు. దీనిని పట్టాలెక్కించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని పలు శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌హెచ్ అధికారులు ఇప్పటికే ఆయా కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. తొలిగా... కేంద్ర పర్యావరణ శాఖ ఉన్నతాధికారులకు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు అనుమతుల కోసం లేఖ రాశారు. వారికి పంపించాల్సిన వాయు, ధ్వని, నీటి కాలుష్యాలకు సంబంధించిన నివేదికలనూ సిద్ధం చేస్తున్నారు. అత్యంత కీలకమైనది అటవీ భూముల అంశం. కేంద్ర అటవీశాఖ అధికారులకూ ఆమేరకు ఎన్‌హెచ్ అధికారులు లేఖ రాశారు. అటవీ విస్తీర్ణంలో అలైన్‌మెంట్ పరిధి వరకు సరిహద్దులను ఆశాఖ నిర్ణయించాల్సి ఉంటుంది. ఎంత విస్తీర్ణం పోతుందో అంతమేర రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా అడవిని అభివృద్ధి చేసేందుకు భూములు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ భూములను జిల్లా ఫారెస్ట్ అధికారి (డీఎఫఓ) పరిశీలించి సూటబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని జల వనరుల శాఖకూ ఎన్‌హెచ్ అధికారులు లేఖ రాశారు. ఓఆర్ఆర్ అలైన్‌మెంట్ పరిధిలోని కాలువలు, ఇతర జల వనరులను గుర్తించాలని కోరారు. అవసరమైతే కాలువలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాల్సి ఉంటుంది. విజయవాడ పశ్చిమ బైపాస్ ఇబ్బందులను దృష్టిలోఉంచుకుని విద్యుత్ లైన్ల అలైన్‌మెంట్ మార్చకుండా ఎక్కడికక్కడ టవర్ల ఎత్తు పెంచాలని పీజీసీఐఎల్, ట్రాన్స్‌కో అధికారుల కు ఎన్‌హెచ్ అధికారులు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే త్వరలో గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఆరు నెలల్లో నిర్మాణ పనులు ప్రారంభం!సాధారణంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రాజెక్టును పట్టాలెక్కించాలంటే కనిష్ఠంగా ఏడాది కాలం పడుతుంది. అయితే అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణ పనులను ఆరు నెలల్లో ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. అందుకనే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. టెండర్ల దశకు ప్రాజెక్టును వీలైనంత త్వరగా తీసుకొని వెళ్లాలని భావిస్తున్నారు. టెండర్లు పిలిచిన తరువాత ఆలస్యం కాకుండా పనులు ప్రారంభం కావాలంటే భూములు సిద్ధంగా ఉండాలి. అందుకనే భూ సేకరణలో భాగంగా నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా ఎన్‌హెచ్ అధికారులు ఐదు జిల్లాల జాయింట్ కలెక్టర్లను ఇప్పటికే కోరారు

# నాలుగోరోజూ సాగని చర్చ ఉభయ సభలు వాయిదా

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే ముగిశాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గురువారం కూడా సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ , లోక్‌సభ శుక్రవా రానికి వాయిదా పడ్డాయి.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా నాలుగోరోజు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టు బట్టారు.స్పీకర్ ఓం బిర్లా ఎంత నచ్చజెప్పినా



సభ్యులు వినిపించుకోలేదు. సభలో తమ నిరసనలు కొనసాగించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం సభ ప్రారం భమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను -వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.విపక్షాల ప్రధాన డిమాండ్లుబీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవ రణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలపై వెంటనే చర్చను చేపట్టాలన్న విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆ ప్రక్రియ ఆపకపోతే బీహార్ ఎన్నికలను
## బహిష్కరిస్తాం తేజస్వియాదవ్ వార్నింగ్



**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల కు కేవలం కొన్ని రోజుల ముందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరిస్తుండటంపై అభ్యంతరాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. బీహార్‌లో, జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఈసీ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బీహార్ అసెంబ్లీ లో, పార్లమెంట్ ఉభయసభల్లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆర్జేడీ అగ్రనేత, బీహార్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తేజస్వియాదవ్ మరోసారి ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా తన గళం వినిపించారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో అధికార బీజేపీ తమకు వ్యతిరేకంగా ఉన్న లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు వేసింది, మోదీని ప్రధానిగా ఎన్నుకున్నదని ఇప్పటి జాబితాలో ఉన్న ఓటర్లేనని, అప్పుడు కరెక్టుగా ఉన్న జాబితాకు ఇప్పుడు ఏమైందని తేజస్వి ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణపై ఎన్నికల సంఘం వెనక్కి తగ్గకపోతే తాము బీహార్ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ముంబై రైలు పేలుళ్ల కేసు 12 మంది నిర్దోషులంటూ బాంబే
## హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన సుప్రీంకోర్టు

**ముంబై:** 2006 నాటి ముంబై రైలు పేలుళ్ల కేసు )లో బాంబే హైకోర్టు టీవలే సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక న్యాయస్థానం (2015లో) ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ శిక్ష పడిన మొత్తం 12 మందిని నిర్దోషులుగా తేల్చింది. హైకోర్టు తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తాజాగా స్టే విధించింది. అయితే, హైకోర్టు ఆదేశాలతో విడుదలైన ఖైదీలను మళ్లీ అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.సరిగ్గా 19 ఏళ్ల క్రితం అంటే 2006 జులై 11న ముంబై పశ్చిమ రైల్వే లైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మారణహోమంలో 189 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 800 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం 2015 అక్టోబర్‌లో 12 మంది నిందితులను



దోషులుగా తేల్చింది. వీరిలో ఐదుగురికి మరణశిక్ష విధించగా.. మరో ఏడుగురికి జీవతఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది. అందులో ఒకరు 2021లో కరోనా కారణంగా నాగ్‌పూర్ జైల్లో మృతి చెందాడు.ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన బాంబే హైకోర్టు.. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక న్యాయస్థానం (2015లో) ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ శిక్ష పడిన 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ ఈనెల 21న సంచలన తీర్పు వెలువరించింది. మరే ఇతర కేసులు వారిపై లేనట్టయితే.. వారందర్నీ విడుదల చేయాలని ఆదేశించింది. దోషులకు వ్యతిరేకంగా సరైన సాక్ష్యాలు సమర్పించటంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైందని, దోషులకు బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఇస్తున్నట్టు బెంచ్ పేర్కొన్నది. హైకోర్టు నుంచి వెలువడిన ఈ తీర్పు అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇక ఈ తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది.

# కూలిన రష్యా విమానం



**రష్యా:** అదృశ్యమైన రష్యన్ ప్యాసింజర్ విమానం కుప్పకూలినట్లు తెలిసింది. 43 మంది ప్రయాణికులతో టిండా బయలుదేరిన ఏఎన్-24 విమానం చైనా సరిహద్దుల్లోని అముర్ ప్రాంతంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, 6 మంది సిబ్బంది ఉన్నట్లు సమాచారం. రష్యాలోని అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానం టిండా నగరానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.అంగారా ఎయిర్‌లైన్స్ ఏఎన్-24 విమానం.. చైనా బోర్డర్ సమీపంలోకి వెళ్లగానే ఉన్నట్టుండి తో సంబంధాలు కోల్పోయింది. టిండా చేరడానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. విమానం అదృశ్యమవగానే అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే విమానం కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. గమ్యస్థానానికి 15 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు తెలిసింది. ఘటనా స్థలంలో మంటలు ఎగిసి పడుతున్నాయి ప్రమాద స్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది.. మంటలను అదుపు చేస్తున్నారు. విమానం ల్యాండింగ్ చేస్తుండగా వాతావరణం అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ప్రయత్నించే క్రమంలో రాడార్ నుంచి అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ప్రమాదంలో మొత్తం 49 మంది ఉండగా.. వారిలో 5 మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎంత మంది చనిపోయారనే వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. దీని వెనుక కుట్రకోణం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# బై. బై. స్టాలిన్ మిమ్మల్ని ప్రజలే ఇంటికి సాగనంపుతారు

**- తంజావూరు ప్రచారంలో గర్జించిన ఈపీఎస్**

**చెన్నై:** రాష్ట్రంలో గత నాలుగేళ్ళకు పైగా కొనసాగుతున్న ప్రజావ్యతిరేక డీఎంకే ప్రభుత్వాన్ని మరో 9 నెలల్లో ప్రజలే ఇంటికి సాగనంపుతారని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని 'మక్కలై కాప్పోం-తమిళగతై మీట్పోం' అనే నినాదంతో ఈ నెల 7వ తేదీన ప్రారంభించిన తొలి ప్రచారయాత్ర బుధవారం తంజావూరు జిల్లా వరత్తనాడులో ముగిసింది. ఉదయం 9.30 గంటల నుంచి ఈపీఎస్ ఆ ప్రాంతంలోని రైతులు, వ్యాపారులు, కులవృత్తుల సంఘాల నేతలు, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అన్నాడీఎంకే రైతు సంఘం తరుఫున కానుకగా సమర్పించిన నాగలి స్వీకరించారు. సాయంత్రం జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలు బహూకరించిన టోపీ ధరించి ప్రసంగించారు. వరి సాగుకు పేరొందిన తంజావూరు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓ రైతుగా తెలుసుకున్నానని, ఉత్పత్తి అధికంగావున్న సమయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి వరిపంటకు గిట్టుబాటు ధర నిర్ణయి ంచాలని,



అయితే డీఎంకే ప్రభుత్వం ఈ వ్యవహారంలో కేంద్రప్ర భుత్వాన్ని ఒప్పించి అన్నదాతలకు న్యాయం చేయలేక చతికిలబడిందని విమర్శించారు.వచ్చే ఏడాది అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో ప్రజల అండదండలతో అన్నాడీఎంకే ప్రభుత్వం అధికారం చేపడుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి చెందాల్సిన అభివృద్ధి పథకాల నిధులను సకాలంలో పొందడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులుగా పొడిగిస్తామని వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా గృహిణులకు చౌకదుకాణాల ద్వారా నాణ్యమైన చీర కానుకగా అందజేస్తామన్నారు.234 నియోజకవర్గాల్లో 210 స్థానాల్లో అన్నాడీఎంకే కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఈపీఎస్ ధీమా వ్యక్తంచేశారు. దివగత మాజీ ముఖ్యమంత్రులు ఎంజీఆర్, జయలలిత కన్నకలలు తప్పకుండా నెరవేరే రోజులు ముందున్నాయన్నారు. డీఎంకే కూటమిలో ఉన్న పార్టీలలో ఏకాభిప్రాయం లేనందువల్ల రాష్ట్రప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని విమర్శించారు.జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో భాగస్వామ్యం వహించిన ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు మరికొన్ని పార్టీలు కూటమి నుంచి బయటికొచ్చాయని, మరి కొన్ని రోజుల్లో పలు పార్టీలు కూడా వైదొలిగే పరిస్థితి కనిపిస్తుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇంటింటికీ వెళ్ళి పార్టీ సభ్యత్వం చేపట్టిన దాఖలాలు లేవని, అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామేమోనన్న భయంతోనే డీఎంకే చట్టవిరుద్ధంగా పార్టీ సభ్యత్వం పేరుతో ఇంటింటికి వెళ్ళి ప్రజలను ఓటీపీ పై న్యాయస్థానం మందలించిందని ఈపీఎస్ ఎద్దేవాచేశారు.

# హృదయ స్పందన రేటులో తేడాలు
## సీఎం స్టాలిన్ ఆరోగ్యంపై బులెటిన్ విడుదల



**చెన్నై:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో సీఎంకు తలతిరగడంతో కుటుంబ సభ్యులు అన్నా సలైలోని గ్రీమ్స్ రోడ్డులోని అపోలో హాస్పిటల్ కు తరలించారు. మూడు రోజులుగా సీఎం అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఆరోగ్యంపై అపోలో వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. సీఎంకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో హృదయ స్పందన రేటులో వేరియేషన్స్ కనిపించిందని పేర్కొన్నారు. వాటిని సరిచేసేందుకు చికిత్స చేసినట్లు వెల్లడించారు.'సీఎంకు గ్రీమ్స్ రోడ్డులోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించాం. ఈ పరీక్షల్లో సీఎం తలతిరుగుడుకు హృదయ స్పందన రేటులో కొన్ని తేడాలే కారణంగా తేలింది. దీనిని సరిచేసేందుకు ఇవాళ ఉదయం కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సెంగుట్టువేలు నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం సలహా మేరకు చికిత్స జరిగింది. ఈరోజు నిర్వహించిన యాంజియోగ్రామ్ పరీక్ష కూడా సాధారణమే. ప్రస్తుతం సీఎం క్షేమంగా ఉన్నారు. రెండు రోజుల్లో ఆయన తన సాధారణ విధులను తిరిగి ప్రారంభిస్తారు' అని అపోలో వైద్యులు బులెటిన్‌లో తెలిపారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత
## సిక్‌లీవ్ పెట్టిన 112 మంది పైలట్లు

**అహ్మదాబాద్ :** గతనెల 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.అయితే, ఈ ప్రమాదం జరిగిన అనంతరం దాదాపు వంద మందికిపైగా ఎయిర్ ఇండియా పైలట్లు సిక్ లీవ్ పెట్టినట్లు కేంద్రం తాజాగా వెల్లడించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి మరళీధర్ మొహల్ పార్లమెంట్‌కు తెలిపారు. విమాన ప్రమాదం జరిగిన నాలుగు రోజుల తర్వాత 112 మంది సిక్‌లీవ్‌పై వెళ్లినట్లు వెల్లడించారు. 51 మంది కమాండర్లు, 61 మంది ఫ్లైట్ ఆఫీసర్లు సెలవుల కోసం అప్లై చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇంత



భయంకరమైన ప్రమాదం తర్వాత వారి మానసిక ఆరోగ్యాన్ని చూసుకోవాల్సిన అవసరాన్ని కేంద్రమంత్రి నొక్కిచెప్పారుఎయిర్ ఇండియాకు నాలుగు షోకాజు నోటీసులు..విమాన ప్రమాదం అనంతరం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కఠిన చర్యలు చేపట్టింది. విమాన ప్రయాణాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా ఎయిర్ ఇండియాకు తాజాగా నాలుగు షోకాజు నోటీసులు జారీ చేసింది. క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, నిర్వహణ కార్యకలాపాలకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగినట్లు ఎయిరిండియా అంగీకరించినట్లు సమాచారం. భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి గత ఆరు నెలల్లో ఎయిరిండియాకు డీజీసీఏ తొమ్మిది షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన శాఖ ఇటీవల రాజ్యసభకు తెలియజేసింది. ఉల్లంఘనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

# హిమాచల్ లోయలో పడిన బస్సు
## అయిదుగురు మృతి, 20 మందికి గాయాలు



**న్యూఢిల్లీ:** హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఇవాళ ఉదయం బస్సు ప్రమాదం జరిగింది. హెచ్ఆర్టీసీకి చెందిన బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో అయిదుగురు మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది. సర్కాఘాట్ నుంచి దుర్గాపూర్‌కు ఆ బస్సు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. సర్కాఘాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగినట్లు మండి ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అయిదుగురు మృతిచెందారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్రిటికల్‌గా ఉన్న ప్యాసింజెర్లను బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలను ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నది. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితుల సంఖ్యను వెల్లడించనున్నట్లు ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు.

# భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోకండి: డోనాల్డ్ ట్రంప్

**అమెరికా:** అమెరికా లో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. వాషింగ్టన్ లొ జరిగిన ఏఐ సమ్మిట్ కు హాజరైన పలు అమెరికా టెక్ కంపెనీలను ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి,




జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ప్లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు.ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ(ఏఐ) బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్డిఏ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఅలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనంది న జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక



పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబం ధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయద ల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి.

# ధన్‌ఖడ్ సంచలన నిష్క్రమణ



ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ చేసిన ప్రకటన రాజకీయ వర్గాలనే కాక సామాన్య ప్రజలను సైతం ఆశ్చర్యపరచింది. ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన తన పదవికి రాజీనామా ఎందుకు చేశారనేది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించినప్పటికీ అంతకు మించిన బలమైన కారణమే ఉండి ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు. జరిగిన పరిణామాలు సైతం ఆ ఆరోపణలను బలపరిచే విధంగా ఉండడం గమనార్హం. రాజీనామా ప్రకటన చేయడానికి కొద్దిగంటల ముందు కూడా ఆయన రాజ్యసభ చైర్మన్‌గా సభా కార్యకలాపాలను నిర్వహించారు.అంతేకాదు, బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఆయన మాటల్లో కానీ, చేతల్లో కానీ ఎక్కడా రాజీనామా చేస్తారన్న సంకేతాలు కనిపించలేదు. మధ్యాహ్నం 12.30 గంటలకు తొలుత బిఏసి సమావేశం జరగ్గా ఆ సమావేశానికి రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు సహా సభ్యులందరూ హాజరయ్యారు. మళ్లీ సాయంత్రం 4 గంటలకు సమావేశం కావాలని నిర్ణయించారు. అయితే సాయంత్రం జరిగిన సమావేశానికి నడ్డా కానీ, రిజిజు కానీ హాజరు కాలేదు. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ధన్‌ఖడ్ సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. అయితే రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆరోగ్య కారణాల దృష్ట్యా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ తన 'ఎక్స్' ఖాతాలో ఉంచిన పోస్టులో పేర్కొన్నారు.ధన్‌ఖడ్ ప్రకటన రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇంత హఠాత్తుగా రాజీనామాకు ఆయన నిర్ణయం తీసుకోవడం వెనుక అంతకన్నా బలమైన కారణాలు ఏమయినా ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తం కావడం మొదలైంది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన ట్వీట్ కూడా దీనికి బలం చేకూరుస్తోంది. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం నాలుగున్నర మధ్య మూడున్నర గంటల సమయంలో తెరవెనుక అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయని, ఫలితంగానే నడ్డా, రిజిజులు బిఏసి సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే రాలేదని, ముక్కుసూటి మనిషయిన ధన్‌ఖడ్ దీన్ని అవమానంగా భావించి రాజీనామా చేసి ఉంటారనేది జై రాం రమేశ్ ట్వీట్ సారాంశం. అయితే, వర్షాకాల సమావేశాల తొలి రోజు జరిగిన పరిణామాలే ధన్‌ఖడ్ రాజీనామాకు దారి తీసి ఉంటాయనే వాదన కూడా ఉంది.ఇంట్లో నోట్ల కట్టలు పట్టుబడిన ఉదంతంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనను కోరుతూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసుకు ధన్‌ఖడ్ అంగీకరించడం ఆయన రాజీనామాకు కారణమయిందనేది విశ్వసనీయ వర్గాల కథనం. ఓవైపు జస్టిస్ వర్మ అభిశంసనకోసం లోక్‌సభలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును ధన్‌ఖడ్ స్వీకరించడం ప్రభుత్వానికి మింగుడుపడలేదని అంటున్నారు. కనీసం ప్రభుత్వానికి మాటమాత్రమైనా సమాచారం ఇవ్వకుండా ప్రతిపక్షాల నోటీసును స్వీకరించడంతో క్రెడిట్ అంతా ప్రతిపక్షాలకు వెళ్లిపోయినట్లయిందని ప్రభుత్వం భావించినట్లు చెబుతున్నారు. బిజెపి వ్యక్తి అయిన ధన్‌ఖడ్ తన చర్య ద్వారా 'లక్ష్మణ రేఖ' దాటారని ప్రధాని మోడీతో జరిగిన సమావేశంలో సీనియర్ మంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇదే ధన్‌ఖడ్ రాజీనామాకు దారి తీసి ఉంటుందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి ధన్‌ఖడ్ మొదటినుంచి కూడా ముక్కుసూటి మనిషిగానే గుర్తింపు పొందారు. న్యాయవాదిగా, ఆ తర్వాత కేంద్రమంత్రిగా, చివరగా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసిన సమయంలోను సిద్ధాంతాలకు, నైతిక విలువలకు కట్టుబడే పని చేశారు. అందుకు ఆయన వివాదాస్పదుడుగా పేరు తెచ్చుకున్నారు. బెంగాల్ గవర్నర్‌గా పని చేసిన రెండేళ్ల కాలంలో 'ఫైర్‌బ్రాండ్'గా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. ఒకానొక సమయంలో గవర్నర్‌ను రీకాల్ చేయాలని మమత కేంద్రాన్ని కోరారంటే ఆయన ఎంత చండశాసనుడిగా పని చేశారో అర్థమవుతుంది. రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఆయన ప్రతిపక్షాల ఒత్తిడికి ఏమాత్రం లొంగలేదు సరికదా కొంతమేరకు ప్రభుత్వానికి ఊరట కలిగించే నిర్ణయాలే తీసుకున్నారు. ఈ కారణంగా ఒక దశలో ధన్‌ఖడ్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కూడా ప్రతిపక్షాలు యోచించాయి.అలాంటి వ్యక్తి హఠాత్తుగా ఇప్పుడు అధికార పక్షానికి గిట్టని వ్యక్తిగా మారిపోవడం వింతే. ఆరోగ్య కారణాలవల్ల రాజీనామా చేసినట్లు చెబుతున్నా ఆయనకు పెద్దగా అనారోగ్య సమస్యలు ఉన్నట్లు ఎప్పుడూ వార్తలు రాలేదు. నెలరోజులు క్రితం కుమావో యూనివర్శిటీ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన కాస్త అస్వస్థతకు లోనయ్యారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. నాలుగు రోజుల తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్లు ధన్‌ఖడ్ గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఆయన చలాకీగా, ఆరోగ్యంగా ఉన్నట్లే కనిపించేవారు. ఇదిలా ఉంటే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన తర్వాత బిజెపి నేతలు ఎవరు కూడా ఆయనను పరామర్శించిన పాపానపోలేదు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఒక ప్రకటనతో సరిపెట్టారు. అంతటి ఉన్నత పదవిలో కొనసాగిన వ్యక్తికి రాజ్యసభ ఎంపిలు కనీసం వీడ్కోలు పలక లేదు. ఇటీవలి కాలంలో ఏ నేతకు కూడా ఇంత అవమానం జరగలేదేమో.

# టీచర్ల బదిలీలు ఇంకెప్పుడు



గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాల ల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయు లు లేక ఉపాధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాల లు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యా యులకు పదోన్నతులు, బదిలీ లు చేయడం, ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో మౌలిక సదు పాయాలు కలిపించడం, ఎప్పుడులేని విధంగా వేసవి సెలవుల్లోనే ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను సరఫరా చేయడం, పాఠ శాలలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ఉచితంగా కరెంటు సరఫ రా చేయడంతో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల రూపు రేఖలు మారిపోయి అనేక మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 2025 -26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు ప్రశ్నార్థకంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేయనున్నట్లు సీనియారిటీ లిస్టలను తయారు చేశారు. కొంతమంది సీనియర్ ఉపాధ్యాయులు బదిలీలు చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరడంతో పదోన్నతుల విషయంలో అధికారులు డోలాయమానంలో పడ్డారు. ముందు పదోన్నతులు ఇవ్వడంతో జూనియర్‌లకు మంచి పోస్టింగ్‌లు దక్కి సీనియర్‌లకు అన్యాయం జరుగుతుందని సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు నేడో రేపో నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ఎలక్షన్ కోడ్ వలన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరగడం అసాధ్యం అని అంటున్నారు. కేంద్రప్రభుత్వం జనగణన కోసం ఉత్తర్వులు జారీ చేయడంతో 2027 వరకు బదిలీలు, పదోన్నతులు జరగడమ నేది అసంభవం అంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 (ఎన్.ఇ.పి) ప్రకారం 5ం3ం3ం4 విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుండడంతో నూతన విద్యా విధానం 2020 అమలు చేస్తే పదోన్నతులు ఏ విధంగా ఇస్తారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ అంటూ అదనంగా ఉన్న ఉపాధ్యాయులను జిల్లా పరిధిలో బదిలీలు చేసుకోవడానికి జిల్లా కలెక్టర్‌లకు అధికారులు ఇవ్వడం తో బదిలీలకు బ్రేక్ పడినట్టే అని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను ప్రారంభిస్తే నెల, నెల పదిహేను రోజులు పడుతుందని కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు వక్రభాష్యం చెబు తున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ విద్యాశాఖ ప్రభు త్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వారం రోజుల్లో పూర్తి చేయవచ్చని అంటు న్నారు.కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు కావాలనే ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ఆటంకం కలిగిస్తూ రాక్షసానందం పొందుతు న్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతులు వస్తాయని ఆశపడు తున్న సమయంలో ఆటంకాలు కలిగి ంచడం శోచనీయమని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత దశాబ్ద కాలంగా ప్రభు త్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు లేక ఉపా ధ్యాయులు ఉన్నా విద్యార్థులు లేక అనేక పాఠశాలలు మూతపడ్డాయి. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాల ల్లో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం, ఉపాధ్యాయు

# నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధం గా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైన టువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ



సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.వర్షాలు ప్రారం భం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతు న్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటీ 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటు వంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతు న్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముం దస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

# రిషబ్ పంత్ గాయం పట్ల స్పందించిన సాయి సుదర్శన్ అభిమానుల ఆందోళన



ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగో టెస్ట్ తొలి రోజు ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ మ్యాచులో కలచివేస్తున్న విషయం ఏంటంటే రిషబ్ పంత్ గాయంపై వచ్చిన అప్‌డేట్. యువ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ దీనిపై కీలక వ్యాఖ్యలు చేయడంతో భారత అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆటలో పంత్ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గాయం కారణంగా అతడి లభ్యతపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ కంటే ప్రస్తుతం పంత్ ఆరోగ్యంపై చర్చ మొదలైంది.బంతి తగిలినట్లు తేలడంతో..వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్, సాయి సుదర్శన్‌తో కలిసి దూకుడుగా ఆడుతూ 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు. ఆ క్రమంలో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. అయితే, చివరి సెషన్‌లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడబోయి, బంతి అతని కుడి కాలి బూట్‌పై బలంగా తాకింది. ఇంగ్లాండ్ జట్టు %ాదీఔ% కోసం అప్పీల్ చేసినా, అంపైర్ తిరస్కరించాడు. బెన్ స్టోక్స్ తీసుకున్నాడు, కానీ పంత్ బ్యాట్‌కు బంతి తగిలినట్లు తేలడంతో అది విఫలమైంది .ఈరోజు రాత్రి..అయినప్పటికీ, 27 ఏళ్ల పంత్ తీవ్ర నొప్పితో బాధపడ్డాడు. మైదానంలో లింపింగ్ చేస్తూ, తన ప్యాడ్‌లను తీసేశాడు. భారత జట్టు ఫిజియో వెంటనే అతన్ని పరిశీలించగా, పరిస్థితి మెరుగుపడకపోవడంతో పంత్‌ను ఆసుపత్రికి తరలించారు. సాయి సుదర్శన్ మాట్లాడుతూ, పంత్ స్కాన్‌ల కోసం వెళ్లినట్లు, ఈరోజు రాత్రి ఫలితాలు తెలుసాయని చెప్పాడు. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నప్పటికీ, పంత్ ఆడకపోతే జట్టులోని ఇతర బ్యాట్స్‌మన్‌లు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపాడుమిగిలిన ఆటగాళు..పంత్ చాలా నొప్పితో ఉన్నాడు. స్కాన్‌ల కోసం వెళ్లారు. రేపటికి పూర్తి సమాచారం తెలుస్తుందన్నాడు. అతను బాగా ఆడుతున్నాడు కాబట్టి, అతను ఆడకపోతే జట్టుకు ఇది పెద్ద నష్టమన్నాడు. కానీ మిగిలిన బ్యాట్స్‌మన్‌లు, ఆల్‌రౌండర్లు ఈ లోటును భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తారని సుదర్శన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాడు.సాయి సుదర్శన్ ఇన్నింగ్సాయి సుదర్శన్ 151 బంతుల్లో 61 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. ఏడు ఫోర్లతో ఇంగ్లాండ్ బౌలర్లను నిరాశపరిచాడు. తన ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ, ఒత్తిడిగా భావించలేదని, తన ఆటను ఆస్వాదించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పాడు. జట్టు కోసం ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే నా లక్ష్యం. గత మ్యాచ్ ఆడానా, ఎవరి స్థానంలో ఆడుతున్నానా అని ఆలోచించడం లేదన్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 264/4 స్కోరుతో ఉంది. రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్ ఒక్కొక్కరూ 19 పరుగులతో క్రీజులో ఉన్నారు.


# జాతీయ క్రీడా పాలన బిల్లు క్రీడా రంగంలో మేలి మలుపు

## విస్తృత అధికారాలతో ఎన్‌ఎస్‌బీ వివాదాల పరిష్కారానికి జాతీయ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రం



**న్యూఢిల్లీ:** దేశ క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే దిశగా కీలక ముందడుగు పడింది. 'జాతీయ క్రీడా పాలన బిల్లు'ను కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ మేరకు దేశ క్రీడా రంగంలో మరింత జవాబుదారీతనం ఉండేలా నేషనల్ స్పోర్ట్స్ బోర్డు (ఎన్‌ఎస్‌బీ) ఏర్పాటు కానుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు చట్టంగా మారాక..అన్ని జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్‌ఎస్‌ఎఫ్)లు ఎన్‌ఎస్‌బీ నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుంది.నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్..నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ (ఎన్‌ఎస్‌టీ) ఏర్పాటుకు కూడా ప్రతిపాదన చేశారు. ఈ ట్రైబ్యునల్‌కు సివిల్ కోర్టు అధికారాలుంటాయి. సమాఖ్యల ఎన్నికలు, అథ్లెట్ల ఎంపికల్లో వివాదాలను ఈ బోర్డు పరిష్కరిస్తుంది. ట్రైబ్యునల్ నిర్ణయాలను సుప్రీంకోర్టులోనే సవాలు చేయాల్సి ఉంటుంది70 ఏళ్లు దాటినా కొనసాగొచ్చు.క్రీడా సమాఖ్యల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వయస్సు పరిమితిలో సడలింపులకు కొత్త బిల్లు వీలు కల్పించింది. ఎన్నికల్లో పోటీ చేసే సమయానికి వయసు 70 దాటకూడదు. అయితే, ఆయా సమాఖ్యల అంతర్జాతీయ కమిటీల నిబంధనలు అనుమతిస్తే 70 నుంచి 75 సంవత్సరాలు కలిగిన వ్యక్తులు పదవిలో కొనసాగొచ్చు.ఆర్టీఐ పరిధిలోకి బీసీసీఐభారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ)తోపాటు గుర్తింపు పొందిన అన్ని క్రీడా సమాఖ్యలు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిధిలోకి రానున్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోనందున తమకు ఆర్టీఐ వర్తించదని బీసీసీఐ ఎంతో కాలంగా వాదిస్తూ వస్తోంది. 2028 లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఒలింపిక్ ఉద్యమంలోకి బీసీసీఐ వచ్చినట్టేనని, అందువల్ల కొత్త బిల్లు నిబంధనలను పాటించాల్సిందేనని క్రీడా శాఖ స్పష్టంజేసింది. నేషనల్ స్పోర్ట్స్ ఎలక్షన్ ప్యానెల్ ఏర్పాటుకూ బిల్లులో ప్రతిపాదించారు. జాతీయ లేదా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాజీ సభ్యులు, లేదా రాష్ట్రాల మాజీ చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, మాజీ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లను ప్యానెల్‌లో నియమిస్తారు.నాడా చట్టానికి సవరణ..జాతీయ డోపింగ్ నిరోధక (నాడా) చట్టం సవరణ బిల్లును కూడా ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ సూచనల మేరకు నాడా చట్టానికి సవరణలు చేశారు.ఎన్నికల్లేకుంటే గుర్తింపు రద్దే..ఎన్నికలు నిర్వహించని క్రీడా సమాఖ్యల గుర్తింపును రద్దు చేసే అధికారం ఎన్‌ఎస్‌బీ కలిగి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగినా గుర్తింపును రద్దు చేస్తారు. వార్షిక లెక్కలు సమర్పించకపోయినా, నిధుల దుర్వినియోగం చేసినా ఎన్‌ఎస్‌బీ చర్యలు తీసుకుంటుంది.

# ప్రీక్వార్టర్స్‌లో సింధు



చాంగ్జౌ: బీడబ్ల్యూఎఫ్ చైనా ఓపెన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రీక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు.. 21–15, 8–21, 21–17తో టోమోకా మియాజాకి(జపాన్)పై ఉత్కంఠ విజయం సాధించింది. గంటపాటు జరిగిన పోరులో తన(15) కంటే మెరుగైన ర్యాంక్(6)లో ఉన్న మియాజాకిని సింధు చిత్తు చేసింది.ఆఖరి వరకు హెూరాహెూరీగా సాగిన పోరులో తొలి గేమ్ గెలిచిన సింధుకు రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో తన అనుభవాన్ని ఉపయోగిస్తూ సింధు గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి 21–13, 21–9తో జపాన్ జోడీ కెన్యా మితుహషి, హిరోకి ఒకామురపై అలవోకగా గెలిచి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా 21–11, 21–16తో గిల్మోర్‌పై గెలిచి ముందంజ వేసింది.

# మిడ్‌రేంజ్ బడ్జెట్‌లోనే ఫ్లాగ్‌షిప్ లాంటి ఫీచర్లు. అదిరిపోయిన ఐక్యూ కొత్త స్మార్ట్ ఫోన్.




ప్రస్తుతం చాలా వరకు స్మార్ట్ ఫోన్ కంపెనీలు మిడ్ రేంజ్ ఫోన్లలోనే ఫ్లాగ్ షిప్ ఫోన్లలాంటి ఫీచర్లను అందిస్తున్నాయి. ధర కూడా తక్కువగా ఉండడంతో ఈ తరహా ఫోన్లు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో వారు ఇలాంటి ఫోన్లను కొనుగోలు చేసేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు. అందులో భాగంగానే వినియోగదారుల అభిరుచుల మేరకు ఐక్యూ ఓ నూతన స్మార్ట్ ఫోన్‌ను లాంచ్ చేసింది. ఐక్యూ జడ్10 ఆర్ పేరిట లాంచ్ అయిన ఈ ఫోన్‌లో ఫ్లాగ్ షిప్ తరహా ఫీచర్లను అందిస్తున్నారు. ఈ ఫోన్ ధర కూడా తక్కువగానే ఉండడం విశేషం. ఐక్యూ జడ్10ఆర్ స్మార్ట్ ఫోన్‌లో 6.77 ఇంచుల అమోలెడ్ కర్వ్‌డ్ డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. దీనికి ఫుల్ హెచ్‌డీ ప్లస్ రిజల్యూషన్‌ను, 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్‌ను అందిస్తున్నారు. అందువల్ల ఫోన్ డిస్‌ప్లే చాలా క్వాలిటీగా ఉంటుందని చెప్పవచ్చు. ఈ తెరపై అద్భుతమైన దృశ్యాలను వీక్షించవచ్చు. 12జీబీ వరకు వర్చువల్ ర్యామ్..ఈ ఫోన్‌లో మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో గ్రాఫైట్ కూలింగ్ ఫీచర్‌ను అందిస్తున్నారు. అందువల్ల ఫోన్‌ను ఎంత తీవ్రంగా ఉపయోగించినప్పటికీ అంత త్వరగా హీట్‌కు గురికాదు. ఇందులో 12 జీబీ ర్యామ్ లభిస్తుంది. మరో 12 జీబీ వరకు ర్యామ్‌ను వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు. ఈ ఫోన్‌లో 50 మెగాపిక్సల్ మెయిన్ కెమెరాను వెనుక వైపు ఏర్పాటు చేయగా మరో 2 మెగాపిక్సల్ సెకండరీ కెమెరాను ఇచ్చారు. ముందు వైపు 32 మెగాపిక్సల్ కెమెరా ఉంది. ఈ ఫోన్‌కు ఉన్న ఫ్రంట్, బ్యాక్ కెమెరాలతో 4కె వీడియోలను చిత్రీకరించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ కూడా..ఈ ఫోన్‌కు ఐపీ68, ఐపీ69 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ ఫీచర్‌ను అందిస్తున్నారు. ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. 2 ఏళ్ల వరకు ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్‌ను, 3 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను అందిస్తామని కంపెనీ చెబుతోంది. ఈ ఫోన్‌లో 5700 ఎంఏహెచ్ భారీ కెపాసిటీ ఉన్న బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీనికి 44 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌ను అందిస్తున్నారు. అందువల్ల ఫోన్‌ను చాలా వేగంగా చార్జింగ్ చేసుకోవచ్చు. ఈ ఫోన్ డిస్‌ప్లేకు 1300 నిట్స్ బ్రైట్ నెస్ ను అందిస్తున్నారు. అందువల్ల సూర్యకాంతితోనూ ఫోన్ డిస్‌ప్లే చాలా స్పష్టంగా కనిపిస్తుంది. దీనికి గాను ప్రత్యేక ప్రొటెక్షన్‌ను కూడా అందిసున్నారు. 8జీబీ, 12జీబీ ర్యామ్, 128జీబీ, 256జీబీ స్టోరేజ్ ఆప్షన్లలో ఈ ఫోన్‌ను లాంచ్ చేశారు. డ్యుయల్ సిమ్ వేసుకోవచ్చు. ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సార్‌ను అమర్చారు. మిలిటరీ గ్రేడ్ నాణ్యతతో ఈ ఫోన్‌ను తీర్చిదిద్దారు. అందువల్ల ఈ ఫోన్ అంత సులభంగా పగలదు.ధర వివరాలు..ఐక్యూ జడ్10ఆర్ స్మార్ట్ ఫోన్‌లో 5జి సేవలను పొందవచ్చు. డ్యుయల్ 4జివీవోఎల్‌టీఈ ఫీచర్ కూడా లభిస్తుంది. వైఫై 6, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సి వంటి అదనపు ఫీచర్లను సైతం ఇందులో అందిస్తున్నారు. ఇక ఈ ఫోన్ ఆక్వా మెరైన్, మూన్ స్టోన్ కలర్ ఆప్షన్లలో లాంచ్ కాగా ఈ ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.19,499గా ఉంది. అలాగే 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్‌మోడల్ ధర రూ.21,499 ఉండగా, టాప్ ఎండ్ మోడల్ 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ వేరియెంట్ ధర రూ.23,499గా ఉంది. ఈ ఫోన్‌ను అమెజాన్‌తోపాటు ఐక్యూ ఇ–స్టోర్‌లో జూలై 29వ తేదీ నుంచి విక్రయించనున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకు కార్డులతో ఈ ఫోన్‌ను కొనుగోలు చేస్తే రూ. 2000 ఫ్లాట్ ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ఇస్తారు. 6 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా ఉంది.

# టాటా సన్స్ చైర్మెన్‌కు పెరిగిన జీతం

## 155.8 కోట్ల




న్యూఢిల్లీ: టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ ఎన్ చంద్రశేఖరన్2024–25 వార్షిక సంవత్సరంలో 155.81 కోట్ల వేతాన్ని ఆర్జించారు. అంతకు ముందు వార్షిక సంవత్సంతో పోలిస్తే ఆ మొత్తం 15 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2024 వార్షిక సంవత్సరానికి చంద్రశేఖరన్ 135 కోట్లు ఆర్జించారు. కంపెనీ వార్షిక రిపోర్టు ద్వారా ఈ విషయం తెలిసింది. ఫైనాన్షియల్ ఇయర్ 25లో ఆయన జీతం రూపంలో 15.1 కోట్లు, ఇక ఇతర కమీషన్, లాభాల్లో భాగంగా 140.7 కోట్లు ఆర్జించారు. వాస్తవానికి గత వార్షిక సంవత్సరంలో టాటా సన్స్ కంపెనీ తన లాభాల్లో 24.3 శాతం కోల్పోయింది. అయితే అలాంటి సమయంలో టాటా సన్స్ చైర్మెన్‌కు జీతాన్ని పెంచడం చర్చనీయాంశమైంది. గత ఏడాది టాటా సన్స్ లాభాలు 34,654 కోట్ల నుంచి రూ.26,232 కోట్లకు పడిపోయాయి. టాటా సన్స్‌లో చేస్తున్న ఇతరు ఉద్యోగుల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ అగర్వాల్ 2025 వార్సిక సంవత్సరంలో 32.7 కోట్లు ఆరిజంచారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 7.7 శాతం ఎక్కువ. రతన్ టాటా మృతి తర్వాత టాటా సన్స్‌లో చేరిన నోయల్ టాటాకు 1.42 కోట్ల కమీషన్ వచ్చింది. 2025 మార్చిలో రిటైర్ అయిన మాజీ బోర్డు సభ్యుడు లియో పురికి 3.13 కోట్ల కమీషన్ వచ్చింది. 2024 ఆగస్టులో రిటైర్ అయిన భాస్కర్ భట్ 1.33 కోట్ల కమీషన్ అందుకున్నారు.

# భారత వృద్ధిరేటుకు ఊచకోత



న్యూఢిల్లీ, జూలై 23: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) దేశ ఆర్థిక ప్రగతి లక్ష్యాల సాధన అనుకున్నంత ఈజీ కాదని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీల తాజా లెక్కలు చెప్తున్నాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023–24)తో పోల్చితే గత ఆర్థిక సంవత్సరం (2024–25) భారీగా పడిపోయిన జీడీపీ గణాంకాల్ని.. ఈ ఆర్థిక సంవత్సరం ఎలాగైనా పెంచాలని కేంద్రంలోని మోదీ సర్కారు పట్టుదలతో ఉన్నది. అయితే పోయినసారి మాదిరే ఈసారీ జీడీపీ గణాంకాలుంటాయని, లేకపోతే ఇంకా తగ్గుతాయని, అంతేగానీ పెరగబోవన్న అంచనాలు ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. టారిఫ్‌ల దెబ్బ ఆర్థిక వ్యవస్థ బాగు కోసమైనా.. ప్రపంచ మార్కెట్‌లో తమ ప్రత్యర్థుల దూకుడుకు కళ్లెం వేయడానికైనా.. తమ ఆధిపత్యాన్ని అంగీకరించకపోయినా.. ఇలా దేనికైనా ప్రతీకార సుంకాలనే ఎక్కుపెడుతున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ టారిఫ్‌ల సెగ రకరకాలుగా భారత్‌కూ తగులుతున్నది. ఈ క్రమంలోనే ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ అంచనాలకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ), ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ బుధవారం కోత పెట్టాయి. వచ్చే ఏడాది మార్చి ఆఖరుతో ముగిసే ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వృద్ధిరేటు 6.3 శాతం నుంచి 6.5 శాతం మధ్యే ఉంటుందని ఏడీబీ అభిప్రాయపడింది.ఇక ఇండియా రేటింగ్స్ 6.3 శాతం దాటకపోవచ్చన్నది. పైగా గతంతో పోల్చితే ఈ అంచనాలు 30–40 బేసిస్ పాయింట్లు తగ్గిపోవడం గమనార్హం. మునుపు ఏడీబీ అంచనా 6.7 శాతంగా, ఇండియా రేటింగ్స్‌ది 6.6 శాతంగా ఉన్నాయి మరి. అమెరికా టారిఫ్‌లతో అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం నెలకొన్నదని, దీనివల్ల భారతీయ ఎగుమతులు, దేశంలోకి వచ్చే పెట్టుబడులు ప్రభావితమయ్యే అవకాశాలున్నాయని ఏడీబీ, ఇండియా రేటింగ్స్ చెప్తున్నాయి. అందుకే దేశ జీడీపీ అంచనాలను తగ్గించినట్టు స్పష్టం చేశా యి. అమెరికాకు వెళ్లే ఎగుమతులపై సుంకా లు పడితే.. వ్యాపార, పారిశ్రామిక రంగాలు ప్రభావితమవుతాయని పేర్కొన్నాయి.ఆర్థిక సర్వేలో..ఈ ఏడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రకటించడానికి ముందు తీసుకొచ్చిన ఆర్థిక సర్వేలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.3 శాతం నుంచి 6.8 శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. అయితే ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఈ స్థాయిలో కూడా దేశ ఆర్థిక వృద్ధిరేటు ఉండకపోవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏడీబీ, ఇండియా రేటింగ్స్ అంచనాలే ఇందుకు నిదర్శనం. ఆర్థిక సంవత్సరం మొదలై 4 నెలలు కూడా కాకపోవడంతో.. జాతీయ, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా జీడీపీ అంచనాలకు ముమ్ముందు మరిన్ని కోతలు తప్పకపోవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.సంస్కరణలు ఆగితే. .మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టిన మోదీకి.. మొదటి రెండు పర్యా యాలతో పోల్చితే ప్రజా విశ్వాసం పెద్ద ఎత్తునే తగ్గిపోయిన సంగతి విదితమే. మెజారిటీ లేక ప్రాంతీయ పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయాల్సి రావడంతో మునుపటితో చూస్తే ఈ దఫా సంస్కరణల వేగం తగ్గిపోవచ్చన్న అభిప్రాయాలైతే వినిపిస్తున్నాయి. కానీ ఇదే జరిగితే దేశ జీడీపీ మరింత దిగజారవచ్చని, తద్వారా రుణ పరపతిపైనా ప్రభావం పడవచ్చన్న అంచనాలున్నాయి. ఇప్పటికే గ్లోబల్ మార్కెట్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల కారణంగా దేశంలో కీలకమైన రంగం నిస్తేజంలోకి జారుకున్నది

# ఎవరు ఊహించని విధంగా మహేష్- జక్కన్న చిత్రం


తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో మరో వండర్ క్రియేట్ చేయబోతున్నాడు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌ని చేసేందుకు రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్ ఇలా ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో జక్కన్న వర్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది.టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, వర్సటైల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ '%బూవీదీ%29'పై అంచనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఆయన తన తాజా చిత్రం 'సర్జమీన్' ప్రమోషన్లలో భాగంగా 29 గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ..ఇప్పటివరకు



ఎవ్వరూ ఊహించని విధంగా రాజమౌళి ఈ కథను తెరకెక్కిస్తున్నారు. ఇది ఓ అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి ఎంచుకునే ప్రతీ కథా భారీగా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ చిత్రం కూడా అలానే ఉంటుంది. ఆయన కథను చెప్పడంతో పాటు, విజువల్స్‌తో వండర్ క్రియేట్ చేయడంలో అసాధారణ ప్రతిభ కలిగిన దర్శకుడు అని అన్నారు. అంతేకాకుండా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులకు ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుందని పృథ్వీరాజ్ సుకుమారన్ హామీ ఇచ్చారు. ఇది మహేశ్ బాబు కెరీర్‌లోనే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కనిపిస్తోంది. రాజమౌళి గత చిత్రాలు బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ విజయం సాధించగా, ఈ చిత్రం వాటికన్నా మరింత విస్తృతంగా తెరకెక్కుతుందని టాక్. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినీ ప్రేమికులతో పాటు, ఇతర భాషల ఆడియెన్స్ కూడా ఈ చిత్రంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు పృథ్వీరాజ్ వ్యాఖ్యలతో ఈ ప్రాజెక్టుపై మరింత హైప్ ఏర్పడింది.

# విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్

సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల డెంగ్యూతో బాధపడి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తాజా సమాచారం మేరకు ఆయన పూర్తిగా కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు తెలుస్తుంది. ఆయనకు వైద్యం అందించిన ప్రైవేట్ ఆసుపత్రి వర్గాల నివేదిక ప్రకారం, విజయ్ త్వరితగతిన కోలుకుంటున్నారని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ టీమ్‌కు చెందిన సభ్యుడు ఒకరు ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ, ప్రారంభంలో ఆయనకు జ్వరం మాత్రమే ఉండడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకున్నారు. కానీ పరీక్షలలో డెంగ్యూ వచ్చిందని నిర్ధారణ కావడంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అక్కడ మూడు రోజుల పాటు చికిత్స తీసుకుని తాజాగా డిశ్చార్జ్ అయ్యారు అని వివరించారు.విజయ్ దేవరకొండ ఆసుపత్రిలో చేరాడని వార్త బయటకు రావడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందారు. ఇప్పుడు ఆయన కోలుకొని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడని తెలిసి కుదుటపడ్డారు. ఇక విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' జూలై 31న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ప్రమోషనల్ వీడియోలు ముందుగానే చిత్రీకరించగా, అవి త్వరలో విడుదల కానున్నాయి. కోలుకున్న వెంటనే విజయ్ ప్రమోషన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొననున్నారని సమాచారం. ఈ నెల 26న 'కింగ్‌డమ్' ట్రైలర్ విడుదల కానుండగా, జూలై 28న ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరుగనుంది. విజయ్ దేవరకొండ ఆ ఈవెంట్‌కు హాజరవుతారని చిత్రబృందం వెల్లడించింది.ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ మరియు సితార ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా చిత్రీకరించగా, అవి త్వరలోఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా నాగవంశీ పలు ఇంటర్వ్యూలు ఇస్తూ మూవీపై ఆసక్తిని పెంచుతున్నారు.



కింగ్‌డమ్ చిత్ర విడుదల ఇప్పటికే అనేక వాయిదాలు ఎదుర్కొంది. మొదట మే 30కి, ఆ తర్వాత జులై 4కి, చివరికి జూలై 31కి వాయిదా పడింది.మరి ఈ చిత్రంతో అయిన విజయ్ దేవరకొండకి మంచి విజయం దక్కుతుందా లేదా అనేది చూడాలి. అయితే విజయ్ అభిమానులు అతని ఆరోగ్యం విషయంలో వచ్చిన అప్డేట్ తో ఊపిరి పీల్చుకోగా, ఇప్పుడు అతని సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.

# ఇరకాటంలో పడ్డ రాజీవ్ కనకాల

## నోటీసులు పంపిన రాచకొండ పోలీసులు

తెలుగు సినీ నటుడు రాజీవ్ కనకాల భూ లావాదేవీ వివాదంలో చిక్కుకున్నారు. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. మరోవైపు, అదే కేసులో సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. వివరాలలోకి వెళితే ..హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాల కు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగిందని సమాచారం. అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. దాంతో లావాదేవీ ముగిసినట్లయింది. కానీ తర్వాత అసలు సమస్య మొదలైంది.శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు, సదరు ప్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో, విజయ్ చౌదరిని సంప్రదించగా, పోలీసు లకు ఫిర్యాదు మళ్లీ అమ్మనని, దీనిపై వివాదం నడుస్తోందని,ఏదైన ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం అని చెప్పి తప్పించుకున్నాడట. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించాడంటూ శ్రవణ్ పోలీసు లకు ఫిర్యాదు



చేశారు.హయత్‌నగర్ పోలీసులు ఫిర్యాదు ఆధారంగా విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు.దర్యాప్తులో భాగంగా, ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాల పాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు పంపించారు.ఈ ఫ్లాట్ లావాదేవీలో రాజీవ్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక డాక్యుమెంట్లు, మ్యూటేషన్ రికార్డులు, స్థల పరిమితి వివరాలపై విచారణ కొనసాగుతోంది. ఈ వివాదం సినీ వర్గాల్లో, అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారిం ది. రాజీవ్ కనకా ఈ నోటీసులకు ఎలా స్పందిస్తారు, విచారణలో ఏం వెలుగులోకి వస్తుంది అనే విషయాలపై అందరి దృష్టి ఉంది. కాగా, రాజీవ్ కనకాల పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లలో కీలక పాత్రల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవలే ఆయన ప్రధాన పాత్రలో వచ్చిన 'హోమ్‌టౌన్' వెబ్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహాలో విడుదలైంది. ఇందులో ఝాన్సీతో కలిసి నటించిన ఆయన, తన నటనతో మంచి పేరు తెచ్చుకున్నారు.

# కొత్త అవతారం ఎత్తిన సదా

సదా పేరు చెబితే చాలామందికి 'జయం' సినిమాలో ఆమె చెబుతున్న "వెళ్ళవయ్యా వెళ్ళు%ఔ%" అనే డైలాగ్ వెంటనే గుర్తొస్తుంది. ఆ సినిమా ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ, తన టాలెంట్‌తో అతి తక్కువ సమయంలో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతేకాదు, లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అపరిచితుడు'లో అవకాశం దక్కించుకుంది. దీంతో సౌత్ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. ఆ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అయినా, ఆమె కెరీర్ ఊహించినంత ముందుకు సాగలేదు.'అపరిచితుడు' తర్వాత సదా సరైన స్క్రిప్ట్‌లు ఎంచుకోలేకపోయింది. వరుస ఫ్లాపులతో ఆమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. సినిమాలు ఆశించిన స్థాయి చేరకపోవడంతో పాటు, కొన్ని గోల్డెన్ ఆఫర్స్‌ను వదులుకోవడం కూడా ఆమె కెరీర్‌కు ఎదురుదెబ్బ అయ్యింది. చంద్రముఖి సినిమాలో మొదటగా జ్యోతిక పాత్రకు సదాకే అవకాశం వచ్చింది. కానీ 'అపరిచితుడు' షూటింగ్ కారణంగా డేట్స్ కుదరక, ఆ అవకాశాన్ని కోల్పోయింది. శేఖర్ కమ్ముల 'ఆనంద్' చిత్రం కోసం కూడా మొదటగా సదానే అని అనుకున్నారు. కానీ ఆమె ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించడంతో మరో హీరోయిన్‌కి ఆ అవకాశం దక్కింది.ఇలా సదా అప్పుడు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో తన కెరీర్ సందిగ్ధంలో పడ్డట్టు అయింది. అయితే సిల్వర్ స్క్రీన్ దూరమైనా, సదా బుల్లితెరపై కొన్నాళ్లు తన హవా కొనసాగించింది. 'ఢీ', 'నీతోనే డాన్స్' వంటి డ్యాన్స్ షోలు జడ్జిగా హాజరై మళ్లీ పాపులారిటీ తెచ్చుకుంది. అయితే ఇటీవలి కాలంలో సినిమా, టీవీ రెండినీ కూడా పక్కనపెట్టి సదా పూర్తిగా కొత్త దిశగా అడుగులు వేసింది. సదా ఇప్పుడు కెమెరా ముందుకు కాకుండా కెమెరా వెనకకు వెళ్లింది! ఆమె ప్రస్తుతం వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. అనే యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించి, అడవుల్లో జంతువుల వీడియోలు చిత్రీకరించి షేర్ చేస్తోంది.ఇటీవల ఆమె తన నికాన్ కెమెరాతో ఆఫ్రికా అడవుల్లో ఓలోమిన జాతికి చెందిన సింహాన్ని చిత్రీకరించింది. ఆ సింహం స్లోమోషన్‌లో నడుస్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని చూసినవారంతా సదా ఫోటోగ్రఫీ టాలెంట్‌కి ఫిదా అయ్యారు



# హరిహర వీరమల్లు రివ్యూ

పవన్‌కల్యాణ్ హిస్టారికల్ డ్రామా ఎలా ఉందంటేసినిమా పేరు : హరిహర వీరమల్లు
తారాగణం : పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్, బాబీడియోల్, సత్యరాజ్.దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణసంగీతం: ఎం.ఎం.కీరవాణినిర్మాత: ఏ.దయాకరరావుసమర్పణ: ఏ.ఎం.రత్నంపవన్‌కల్యాణ్ అనే పేరు వింటేనే అభిమానులకు పూనకం వచ్చేస్తుంది. ఆయన సినిమా విడుదలవుతుందంటే ఇక చెప్పేదేముంది! రెండు తెలుగు రాష్ట్రాల్లో జాతరే. ఇక అంచనాలైతే ఆటోమేటిగ్గా ఆకాశంలోనే ఉంటాయి. అయిదేళ్లపాటు ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొని, ఎట్టకేలకు గురువారం పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా విడుదలైంది. ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూసీ చూసీ.. చివరికి విసిగిపోయారు. దాంతో అంచనాలు కాస్త తగ్గాయి. అయితే.. ఎప్పుడైతే ఈ సినిమా ప్రమోషన్స్‌లోనూ పవన్ పాల్గొనడం మొదలుపెట్టారో.. అప్పట్నుంచీ మళ్లీ అమాంతం సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. అభిమానులైతే థియేటర్లకు పోటెత్తారు. మరి ఊరించీ ఊరించీ.. ఇంత ఆలస్యంగా విడుదలైన 'హరిహర వీరమల్లు' అభిమానుల అంచనాలను అందుకున్నాడా? లేక ఉసూరు మనిపించాడా? తెలుసుకునే ముందు కథేంటో చూద్దాం..కథ తండ్రి షాజహాన్ నుంచి రాజ్యాధికారాన్ని బలవంతంగా లాక్కుని నిరంకుశంగా ఔరంగజేబు పరిపాలిస్తున్న రోజులవి. ప్రజలపై జిజియా పన్నును విధించి, ఇస్లాంమత వ్యాప్తికోసం, హిందూమతాన్ని నిర్వీర్యం చేస్తూ ఇష్టారీతిన పరిపాలిస్తున్నాడు ఔరంగజేబు. మరోవైపు తెలుగు నేలపై అనాథగా నీటిలో కొట్టుకొచ్చిన ఓ బిడ్డను దైవాంశగా భావించి, 'హరిహర వీరమల్లు' అని నామకరణం చేసి పెంచుకుంటారు ఓ సనాతనులు. ఆ బిడ్డ పెరిగి పెద్దయి ఓ రాబిన్‌హుడ్‌గా మారతాడు. ఉన్న వాళ్లను కొట్టి, లేని వాళ్లను పెట్టే వీరమల్లు చోర సామర్థ్యం విన్న గోల్కొండ నవాబు అతనికి ఓ భయంకరమైన బాధ్యతను అప్పజెపుతాడు. అదే 'కోహినూర్'. కొల్లూరు వజ్రపు గనుల్లో పుట్టి, గోల్కొండ నవాబు నుంచి చివరకు మొగల్ సింహాసనంపైకి చేరిన ఆ విలువ కట్టలేని వజ్రాన్ని ఎలాగైనా అపహరించి తీసుకురావాలనేదే ఆ బాధ్యత. చావుకు తెగించి వీరమల్లు తన అనుచరులతో ఢిల్లీ బయలుదేరతాడు? తర్వాత ఏం జరిగింది? అనేది మిగతా కథ.
విశ్లేషణ ఇది నిజంగా కొత్త కథ. గతంలో హిస్టారికల్ ఫిక్షన్ సినిమాలు రెండుమూడు వచ్చాయి. కానీ ఈ తరహా జానర్ మాత్రం రాలేదు. అయితే.. హీరో పాత్ర చిత్రణ పాతదే. దర్శకుడు క్రిష్ చాలా కొత్తగా ఆలోచించి ఈ కథ రాసుకున్నారు. ఓ రాబిన్‌హుడ్ లాంటి క్యారెక్టర్, ఔరంగజేబు లాంటి ఓ భయంకరమైన శక్తిని ఢీకొంటే ఎలా ఉంటుంది? అనే ఊహే అద్భుతం. కాకపోతే.. దాన్ని తెరకెక్కించే విషయంలో ఓ మథనమే జరిగిందని చెప్పాలి. 'సనాతన ధర్మం' అనే కాన్సెప్ట్ ఈ కథలో భాగం కావడం అందులో భాగమే. నిజానికి కూడా



సనాతనధర్మం అంటే కాసులు రాలుతున్న రోజులివి. దాన్ని క్యాష్ చేసుకునేందుకు మేకర్స్ గట్టి ప్రయత్నమే చేశారు. పవన్‌కల్యాణ్ లాంటి పొలిటికల్ స్టార్ ఇలాంటి కథను భుజాలకెత్తుకోవడం కూడా సినిమాకు కొంతవరకు ప్లస్ అయ్యింది. ఔరంగజేబు లాంటి అత్యంత శక్తిమంతుడ్నీ, మతోన్మాదినీ విలన్‌గా చూపించి.. అతని మొగల్ సామ్రాజ్యాన్ని మట్టుపెట్టేందుకు మహారాజే రానక్కర్లేదు.. ఓ సామాన్యుడు చాలు అంటూ హీరోను ఎంటర్ చేశాడు దర్శకుడు. ఔరంగజేబు రూపంలో హీరోకు పెద్ద టాస్క్ ఇచ్చేశాడు. ఆ తర్వాతా.. ఆ సమస్య ముందుకు హీరో వెళ్లేందుకు పరిథమిల్లిన సందర్భాలు, సంఘటనలు ఆసక్తిగానే సాగాయి. సినిమా విజయంపై నమ్మకాన్ని కూడా పెంచాయి. కంటి చూపుతో క్రూర మృగాలను సైతం మచ్చికచేసుకునే సామర్థ్యం, అన్ని విద్యాల్లోనూ ఆరితేరిన గుణం, నమ్మిన ధర్మం కోసం ప్రాణాలను త్యజించే ధైర్యం, నమ్మిన జనం కోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడని తెగువ.. ఇవన్నీ హీరో పాత్రలో బాగానే ఎస్టాబ్లిష్ చేశారు.ఇక ద్వితీయార్థం విషయానికొస్తే.. ఔరంగజేబు కలిసేందుకు అనుచరులతో ఢిల్లీ ఎహీరో. ఈ ప్రయాణంలో అతనికి ఎదురయ్యే సమస్యలే సినిమా అంతా. ఓ విధంగా ఈ ప్రయాణమంతా ఫైట్లతో పాటలతో కానిచ్చే శాడు దర్శకుడు జ్యోతికృష్ణ. సెకండాఫ్‌లో సనాతనధర్మాన్ని కాపాడే క్రమంలో ఓ భారీ యుద్ధం ఉంటుంది. అది తప్ప.. తతిమా ప్రయ ాణం అంత సవ్యంగా సాగినట్టు అనిపించదు. వీరమల్లు సైన్యం నలుగురు వ్యక్తులు. వారిలో ఇద్దరు కామెడీకి తప్ప దేనికీ పనికిరారు. అలాంటివారితో ఔరంగజేబును ఢీకొట్టేందుకు ఓ దొంగ వెళ్లడం కామెడీగా అనిపిస్తుంది. ఈ సినిమాలో ఫైట్లకు కొదవే లేదు. వీరమల్లు ప్రతి సన్నివేశంలో ఫైటు చేస్తూనే ఉన్నాడు. కానీ డ్రామ మాత్రం కనిపించదు. ఒకవేళ ఉన్నా అది పండదు. డ్రామా అనేది పండితేనే పోరాటాలు రక్తి కడతాయి. ఎమోషన్స్ లేని పోరాటలు ఉప్పులేని పప్పుతో సమానం. ఈ కథలో 'హరిహర వీరమల్లు'కు ఓ వ్యక్తిగత ఎజెండా కూడా ఉంటుంది. కానీ.. దానికోసం అతను దొంగే కానవసరం లేదు. ఇలాంటి అర్థంకాని ప్రశ్నలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. మొత్తంగా ఔరంగజేబును వీరమల్లు కలవగానే సెకండ్ పార్ట్ కోసం సినిమాను ముగించేశారు. ఇక జరిగేదంతా యుద్ధమే అనేలా 'యుద్ధభూమి' అంటూ సెకండ్ పార్ట్ కోసం ఓ క్యాప్షన్ కూడా ఇచ్చారు.నటీనటులుపవన్‌కల్యాణ్ వీరమల్లుగా విరుచుకుపడ్డాడు. నటనకు గ్యాప్ వచ్చినా.. అతనిలో జోష్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోరాటాల్లో కూడా మంచి ఈజ్ కనపరిచారు. నటన పరంగా కూడా తనదైన ట్యాస్టైల్‌తో అభిమానుల్ని అలరించారు. బాబీడియోల్ ఔరంగజేబుగా ఆకట్టుకున్నారు. చక్కగా నటించారు కూడా. ఇక నిధి అగర్వాల్ పాత్రలో విభిన్నమైన కోణాలున్నాయి. ఉన్నంతలో తను కూడా బాగానే నటించింది. ఇక సత్యరాజ్, నాజర్, సునీల్.. అందరూ తమ పాత్రల్ని రక్తికట్టించారు.సాంకేతికంగా..కథలోని కొత్తదనం ఈ సినిమాకు ప్లస్. కథనం విషయంలో జాగ్రత్త పడితే బావుండేది. క్రిష్ నుంచి జ్యోతికృష్ణ చేతికి సినిమా వచ్చినట్టుగా ఆ తేడా తెరపై ప్రస్ఫుటంగా కనిపించింది. ఇక విఎఫ్ఎక్స్ అయితే కొన్ని కొన్ని చోట్ల బాగున్నా.. కొన్ని కొన్ని సన్నివేశాల్లో చాలా ఇబ్బందిగా అనిపించాయి. గుర్రంపై హీరో ప్రయాణించే చిన్నచిన్న సీన్లలో కూడా సీజీలు పేలవంగా అనిపించాయి. ట్యక్లైమాక్స్‌లో తుఫాన్ సృష్టించడం మంచి ఆలోచనేకానీ.. సీజీ మాత్రం ఇబ్బందికరంగా ఉంది. పవన్ చెప్పినట్టు ఈ సినిమాకు సంగీతం ప్రాణం. ఎం.ఎం.కీరవాణి ఆర్ఆర్‌తో సినిమాను నిలబెట్టారు. జ్ఞానశేఖర్ కెమెరా పనితనం చాలా బావుంది. ఎడిటింగ్ విషయంలో డైరెక్టర్ కాస్త శ్రద్ధ పెడితే బావుండేది.మొత్తంగా ఫస్టాఫ్ బావుంది.. చూడ్డానికి సెటప్ బావుంది.. అభిమానులకు కావాల్సిన అంశాలన్నీ ఉన్నాయి. పైగా పవన్ లాంటి మాస్ హీరో తోడ య్యాడు.. పైసా వసూల్ పక్కా. బలాలుకథ, కీరవాణి ఆర్ఆర్, పవన్ నటన. .బలహీనతలుకథనం, వీఎఫ్ఎక్స్, ద్వితీయార్థంలో కొన్ని పేలవమైన సన్నివేశాలు ..రేటింగ్: 2.75/5

**Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794**